ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -282 | పేజీలు - 8 వెల - 03/- | మంగళవారం 27 జనవరి 2026

# స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యంగా కూటమి అడుగులు



## అమరావతి గణతంత్ర వేడుకల్లో గవర్నర్ అబ్దుల్ నజీర్

- 10 సూత్రాల ఆధారంగా కూటమి ప్రభుత్వం అడుగులు
- సాంకేతికత పాలన కొత్త పుంతలు తొక్కుతోంది
- ప్రజలకు మరితం చేరువగా ప్రభుత్వ సేవలు
- సామాజి పెన్షన్లు, 3 సిటిండర్లతో పేదలకు అండ
- రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టి

**అమరావతి,జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్)**

స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వెల్లడించారు. 10 సూత్రాల ఆధారంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. సోమవారం రాజధాని అమరావతిలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ.. జీరో పావర్టీ, ఎన్టీఆర్ భరోసా ద్వారా పెన్షన్ అందించి పేదలకు అండగా ఏపీ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతికత పాలన కొత్త పుంతలు తొక్కుతోందన్నారు. సేవలను వేగవంతంగా, జీవనాన్ని సులభంగా, పరిపాలనను మరింత తెలివైనదిగా మార్చుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి కార్యక్రమం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం ఒక్కటే.. సేవల అందించడం మెరుగుపరచడం, ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేస్తుందన్నారు. మిగతా 2లో...





# కన్నుల పండువగా కర్తవ్యపథ్

- ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవాలు
- సైనిక వందనాన్ని స్వీకరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- సైనిక పాటవాన్ని చాటిన పరేడ్
- ప్రత్యేక ఆకర్షణగా 'ఆపరేషన్ సిందూర్' ఆయుధ వ్యవస్థలు
- సాంప్రదాయ బగ్గీలో యురోపియన్ కౌన్సిల్ అధ్యక్షులు
- ఆంటానియో కోస్టా, యురోపియన్ కమిషన్
- అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్‌లు





**న్యూఢిల్లీ :జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్)**

దేశ 77వ గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని సాయుధ బలగాల శక్తి సామర్థ్యాలను, సైనిక పాటవాన్ని చాటేలా ఉత్సాహభరితమైన వాతావరణంలో, కన్నుల పండువగా పరేడ్ (కవాతు)ను నిర్వహించారు. మిగతా 2లో...

## నేడు బ్యాంకుల సమ్మె... స్తంభించనున్న పలు సేవలు!

- వారానికి 5 రోజుల పని కోసం ప్రభుత్వ బ్యాంకుల సమ్మె
- మంగళవారం దేశవ్యాప్తంగా సేవలకు అంతరాయం
- వరుసగా మూడు రోజులు మూతపడనున్న బ్రాంచులు
- ప్రైవేట్ బ్యాంకుల కార్యకలాపాలు యథాతథం




**న్యూఢిల్లీ :జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్)**

దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ బ్యాంకుల కార్యకలాపాలకు మంగళవారం అంతరాయం కలగనుంది. వారానికి ఐదు రోజుల పనిదినాలు డిమాండ్ చేస్తూ యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (ఖఫీదీఖ) సమ్మెకు పిలుపునిచ్చింది. ఆదివారం సెలవు, సోమవారం గణతంత్ర దినోత్సవం కావడంతో ఇప్పటికే రెండు రోజులు బ్యాంకులు మూతపడ్డాయి. మిగతా 2లో...

# తెలంగాణ సమగ్ర అభివృద్ధే లక్ష్యం

- తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్
- మూడు ఎకనమిక్ జోన్లుగా రాష్ట్ర విభజన
- సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయింపు
- 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ
- ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందచేత
- గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ జిష్టుదేవ్ వర్మ



**హైదరాబాద్,జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్)**

భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఎగరవేశారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని.. ఈ డాక్యుమెంట్ హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని మూడు ఎకనమిక్ జోన్లుగా విభజించి, కీలక రంగాలకు ప్రత్యేకమైన జోన్లు ఏర్పాటు చేయాలని మిగతా 2లో...

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలుపై మోదీకి ధర్మాన లేఖ

- మీరు తెచ్చిన చట్టాన్ని జగన్ ప్రభుత్వం అమలు చేసిందన్న ధర్మాన
- కూటమి ప్రభుత్వం ఆ చట్టాన్ని రద్దు చేసిందన్న మాజీ మంత్రి



**అమరావతి, జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్)**

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలుపై వైసీపీ నేత, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ సహకారంతో తయారు చేసిన ముసాయిదా చట్టాన్ని గత వైసీపీ ప్రభుత్వం అమలు చేసిందని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ చట్టాన్ని రద్దు చేశారని లేఖలో పేర్కొన్నారు."మీరు తీసుకువచ్చిన గ్రామాల సర్వే, గ్రామ ప్రాంతాల్లో అభివృద్ధి చారిత్రాత్మక నిర్ణయం. 566.23 కోట్ల రూపాయలతో 3.20 లక్షల గ్రామాల్లో డ్రోన్ సర్వే విజయవంతంగా పూర్తి చేశారు. జాతీయ భూ రికార్డులమిగతా 2లో...

## భారత్‌తో మాది చారిత్రక బంధం

: రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపిన ట్రంప్

- ప్రపంచంలోనే పురాతన, అతిపెద్ద ప్రజాస్వామ్యాల మధ్య చారిత్రక బంధం ఉందన్న ట్రంప్
- భారతీయులకు విషెస్ చెప్పిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో
- ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళతామని వెల్లడి



## పాలనలో సాంకేతికత వినియోగం

- ఉద్యోగులపై పనిభారం తగ్గించేందుకు చర్యలు
- కృత్రిమ మేధతో త్వరితగతిన సమస్యల పరిష్కారం
- టెక్నాలజీ డ్రివెన్ డెసిషన్ మేకింగ్ ఇయర్‌గా 2026
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు వెల్లడి



**అమరావతి, జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్)**

పరిపాలనలో సాంకేతికతను వినియోగించడం ద్వారా ఉద్యోగులపై పనిభారం తగ్గించేలా చర్యలు చేపట్టాలని ఉన్నతస్థాయి అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో సోమవారం రియల్‌టైమ్ గవర్నెన్స్‌పై సీఎం సమీక్షించారు. సాంకేతికతలో ఉద్యోగులకు సమర్థవంతమైన శిక్షణ ఇవ్వాలని అధికారులకు సీఎం సూచించారు. శిక్షణ సమయంలో ఉద్యోగులు అందుకున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని పరీక్షించాలన్నారు. టెక్నాలజీని అధికారులు, ఉద్యోగులు వినియోగించుకునే విధంగామిగతా 2లో...



## విజయవాడ లోక్‌భవన్‌లో ఎట్‌హోం

- అతిథులను ఆహ్వానించిన గవర్నర్
- చంద్రబాబు, పవన్ కళ్యాణం దంపతులతో హాజరు

**అమరావతి, జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్)**

రిపబ్లిక్ డే సందర్భంగా ఏపీ లోక్‌భవన్‌లో ఎట్ హోం కార్యక్రమం జరిగింది. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అతిథులకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు,మిగతా 2లో...

# స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యంగా కూటమి అడుగులు

(మొదటి పేజి తరువాయి)

దీపం 2.0 ద్వారా ఏడాదికి 3 ఎల్పీజీ సిలెండర్లను ప్రభుత్వం అందిస్తోందని వివరించారు. మహిళలు, ట్రాన్స్‌జెండర్ల కోసం ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని స్త్రీ శక్తి పథకం ద్వారా అందిస్తోందని చెప్పారు. రూ.978 కోట్ల నిధులను ప్రధానమంత్రి స్వనిధి కోసం ఖర్చు చేశామని పేర్కొన్నారు. పది సూత్రాలు అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని వివరించారు. ఇక ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో సామాజిక పెన్షన్లు అత్యంత కీలకమైనవని అభివర్ణించారు. ప్రతి నెలా 63 లక్షల మందికిపైగా ప్రజలకు సామాజిక పెన్షన్లు అందిస్తున్నట్లు గుర్తు చేశారు గవర్నర్. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందన్నారు. అలాగే పాపులేషన్ మేనేజ్‌మెంట్‌పై ఈ ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు. నీటి భద్రత ప్రభుత్వ విధామని చెప్పారు. పోలవరంతో సహా అన్ని ప్రాజెక్ట్‌లు పూర్తి చేయడంపై ప్రభుత్వం ఇప్పటికే దృష్టి కేంద్రీకరించిందని చెప్పారు. పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై ఇతర రాష్ట్రాలకు ఇబ్బంది కలగకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. రైతుల కోసం ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. అందుకోసం పొలం పిలుస్తోంది, రైతన్న మీ కోసం, తదితర కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తోందని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వివరించారు. నేటి గణతంత్ర వేడుక చరిత్రాత్మకమని అభివర్ణించారు. తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రజల రాజధాని అమరావతిలో జాతీయ జెండాను ఎగురవేస్తున్నామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మన రాష్ట్రానికి స్పష్టమైన దిశ లేకుండా నిలిచిపోయిందని పేర్కొన్నారు. దాంతో రాజధాని నిర్మాణం సైతం ఆగిపోయిందని గుర్తు చేశారు. ఆర్థిక విశ్వాసం దెబ్బతిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలే ? ప్రగతికి నిజమైన శిల్పులని అభివర్ణించారు. ప్రభుత్వ ప్రతి చర్య, ప్రతి సంస్కరణ, ప్రతి సమీక్ష ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతూ వృద్ధిని పునరుద్ధరించడానికే ఉద్దేశించబడిందని స్పష్టం చేశారు. ఈ ప్రయాణం సులభం కాదు.. దీనికి క్రమశిక్షణ, సహనశక్తి, సామూహిక లక్ష్యంపై అపారమైన విశ్వాసం అవసరమయ్యాయన్నారు. ఫలితాలు ఇప్పుడు స్పష్టంగా

కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రాజెక్టులు ముందుకు సాగుతున్నాయని.. సంస్థలు తిరిగి బలపడుతున్నాయని.. ప్రజల విశ్వాసం మళ్లీ స్థాపితమవుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. పునరుద్ధరణ మార్పు ప్రయాణం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. ఈ దిశను మరింత స్పష్టంగా ముందుకు తీసుకెళ్లేందుకు.. ఈ ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 కార్యాచరణను ఒక స్పష్టమైన దృష్టిలో స్థిరపరిచిందని చెప్పారు. భారత స్వాతంత్ర్య శతాబ్ది నాటికి, బలమైన, సమగ్ర, ప్రపంచ స్థాయిలో పోటీతత్వం గల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా సుపరిపాలనకు పది సూత్రాలు.. పేదరికం లేని సమాజం, యువగళం, జనాభా నిర్వహణ - మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, ఆగ్రి టెక్, మౌలిక సదుపాయాలు, ఇంధనం, బ్రాండ్ ఏపీ, స్వచ్ఛంధ్ర, స్మార్ట్ గవర్నెన్స్ లక్ష్యాలను జస్టిస్ అబ్దుల్ వివరించారు. ఈ పది మార్గదర్శక సూత్రాల ఆధారంగా సాధించిన పురోగతిని, రాష్ట్ర దిశను, గమ్యాన్ని నిర్వచిస్తున్న విజయాలను ప్రజల ముందుంచడం గర్వకారణమని గవర్నర్ అభివర్ణించారు.

అతి త్వరలోనే భారతదేశంలో తొలి క్వాంటం కంప్యూటర్‌ను అమరావతి క్వాంటం వ్యాలీలో ఏర్పాటు చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. శ్రీహరికోట పరిసర ప్రాంతాల్లో స్పేస్ సిటీ ఏర్పాటు ద్వారా అంతరిక్ష సాంకేతిక స్టార్టప్‌లు, తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను




ఆవిష్కరణల అగ్రగామి కేంద్రంగా నిలబెడుతున్నామన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ కృత్రిమ మేధ , బ్లాక్ చెయిన్ సాంకేతికతలను సమన్వయం చేస్తూ, పాలనలో పారదర్శకతను సామర్థ్యాన్ని మరింత పెంచుతోందని తెలిపారు. ఆరోగ్య రంగంలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణ కోసం ఏఐ ఆధారిత వైద్య నిర్ధారణ సేవలను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. వాట్సాప్‌లోనే 119 ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వచ్చాయని గుర్తు చేశారు. సర్టిఫికెట్లు పొందడం, సంక్షేమ పథకాల స్థితిని తెలుసుకోవడం, ఫిర్యాదులు నమోదు చేయటం తదితర అంశాలు ఇప్పుడు క్షణాల్లో సాధ్యమవుతున్నాయన్నారు. ఇప్పుడు పాలన ఒక మెసేజ్ దూరంలోనే ఉందని చమత్కరించారు. భారతదేశంలోనే డ్రోన్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ఎదుగుతోందని చెప్పారు. కర్నూలు జిల్లా ఓర్వకల్‌లో 300 ఎకరాల విస్తీర్ణంలో డ్రోన్ సిటీ నిర్మాణం జరుగుతోందన్నారు. ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమాలు.. ఏపీని దేశంలో అగ్రస్థానంలో నిలబెట్టే దిశగా సాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా కర్తవ్యపథ్

(మొదటి పేజి తరువాయి)

'150సంవత్సరాల వందేమాతరం' థీమ్ ప్రధానంగా కర్తవ్య పథ్‌లో ఈ ప్రదర్శన జరిగింది. బ్రహ్మోస్, ఆకాశ్, రాకెట్ లాంచర్ సూర్యాస్త్ర, ప్రధాన యుద్ధ ట్యాంక్ అర్జున్ సహా ప్రధాన ఆయుధ వ్యవస్థలను, క్షిపణులు, యుద్ధ విమానాలు, కొత్తగా ప్రారంభించిన యూనిట్లు అన్నింటినీ ఈ పరేడ్‌లో ప్రదర్శించారు. ప్రధానంగా దేశీయంగా అభివృద్ధి చేసిన ఆయుధ వ్యవస్థలన్నీ ఈ పరేడ్‌లో కొలువుతీరాయి. 'ఆపరేషన్ సిందూర్'లో ఉపయోగించిన పలు దేశీయ ఆయుధ వ్యవస్థలతో వచ్చిన భారత సైనిక శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆపరేషన్ సిందూర్‌కు వాడిన ఎస్-400 క్షిపణి వ్యవస్థ అందరినీ ఆకట్టుకుంది. 'వివిధత్వంలో ఏకత్వం' అన్న ఇతివృత్తాన్ని ప్రదర్శించేలా సాగిన ఈ పరేడ్‌కు అగ్ర భాగాన దాదాపు వంద మంది కళాకారులు నాయకత్వం వహించారు. బ్రహ్మాండంగా సంగీత వాయిద్యాల ప్రదర్శనతో దేశ ఐక్యత, సుసంపన్నమైన సాంస్కృతిక వైవిధ్యతలను ప్రదర్శిస్తూ కవాతు సాగింది. పరేడ్‌కు ప్రారంభ సూచకంగా భారత వైమానిక దళానికి చెందిన హెలికాప్టర్లు ప్రేక్షకులపై పూల జల్లులు కురిపించాయి. మరోవైపు గగనతలంలో యుద్ధ విమానాలు పలు ఆకృతులతో చేసిన విన్యాసాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. భారత వైమానిక దళానికి చెందిన నాలుగు హెలికాప్టర్లు కర్తవ్యపథ్‌పై ఎగురుతూ జాతీయ పతాకంతో పాటూ త్రివిధ దళాల పతాకాలను



ప్రదర్శించాయి. ఐఏఎఫ్ కు చెందిన రాఫెల్ జెట్‌లు వజ్రాంగ్ ఫార్మేషన్‌లో విన్యాసాలు నిర్వహించాయి. భారత స్వాతంత్ర్య సమరయోధులు, ప్రముఖుల చిత్రపటాలతో స్కూలు పిల్లలు పరేడ్‌లో పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన యురోపియన్ కౌన్సిల్ అధ్యక్షులు ఆంటానియో కోస్టా, యురోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్‌లు సాంప్రదాయ బగ్గీలో కర్తవ్య పథ్‌కు చేరుకున్న వెంటనే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సైనిక వందనాన్ని స్వీకరించారు. దాంతో పరేడ్ ప్రారంభమైంది. ప్రధాని మన్మోహన్ సింగ్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పలువురు కేంద్ర మంత్రులు, దేశ త్రివిధ దళాధిపతులు, విదేశీ దౌత్యవేత్తలు, సీనియర్ అధికారులు సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ శుభాకాంక్షలు**

వికసిత భారత్‌ను నిర్మించాలనే మన ఉమ్మడి కర్తవ్యంలో ఈ రోజు నూతన ఉత్సాహాన్ని, సంకల్పాన్ని నింపాలని ప్రధాని మోడీ దేశ ప్రజలకు పిలుపిచ్చారు. ఈ



సందర్భంగా దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలియచేశారు. వికసిత్ భారత్‌లో మహిళల పాత్ర శ్లాఘనీయమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సందర్భంగా కొనియాడారు. దేశ ప్రజలకు శుభాకాంక్షలు అందచేశారు.

**విజయవంతమైన భారత్ ప్రపంచాన్ని మరింత సుస్థిరం చేస్తుంది : ఉర్సులా వాన్ డెర్ లేయన్**

విజయవంతమైన భారతదేశం ప్రపంచాన్ని మరింత సుస్థిరంగా, సంపద్వంతంగా, భద్రంగా తయారుచేస్తుందని యురోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ అన్నారు. దాన్నుండి మనందరం ప్రయోజనాలు పొందుతామన్నారు. భారత గణతంత్ర ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఉత్సవాల అనంతరం సోషల్ మీడియాలో ఒక పోస్టు పెట్టారు.

# తెలంగాణ సమగ్ర అభివృద్ధే లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయించినట్లు గవర్నర్ వెల్లడించారు. రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, గతేడాది బతుకమ్మ వేడుకలు గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించాయని ఆయన పేర్కొన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు, ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందజేశామని గవర్నర్ తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. భూ వివాదాలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం తీసుకొచ్చామని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గ్రూప్-1, 2, 3 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, ఇప్పటివరకు 62 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ఆయన తెలిపారు. ఐటిఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చి, తెలంగాణను గ్లోబల్ స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని గవర్నర్ పేర్కొన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని గవర్నర్ తెలిపారు. బ్యాంకుల ద్వారా మహిళలకు రూ.40 వేల కోట్లు సమకూర్చామని, మహిళలను పెట్రోల్ బంక్‌లు, ఆర్టీసీ అ÷-దదె బస్సులకు ఓనర్లుగా చేశామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం.. 27 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం చేపట్టిందని గవర్నర్



తెలిపారు. తెలంగాణలో 1.30 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో 3.35 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గానికి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హిల్ట్ పాలసీతో కాలుష్య పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తామని గవర్నర్ వెల్లడించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. అమెరికా పర్యటనలో ఉండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరుకాలేదు. సీఎం రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే సందర్భంగా తెలంగాణ ప్రజలకు సోషల్ మీడియా ద్వారా సందేశమిచ్చారు. రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఈ రోజును భారతదేశ చరిత్రలో ముఖ్యమైన సందర్భంగా సీఎం అభివర్ణించారు.

# నేడు బ్యాంకుల సమ్మె...

(మొదటి పేజి తరువాయి)

ఇప్పుడు సమ్మె కారణంగా వరుసగా మూడో రోజు కూడా బ్రాంచ్ సేవలు అందుబాటులో ఉండవు. ఈ నెల 23న చీఫ్ లేబర్ కమిషనర్‌తో జరిపిన చర్చలు విఫలం కావడంతో సమ్మెకే మొగ్గ చూపుతున్నట్లు బ్యాంకు సంఘాలు ప్రకటించాయి. ఈ సమ్మె ప్రభావంతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ాదీ×), పంజాబ్ నేషనల్ బ్యాంక్ (ాచీదీ), బ్యాంక్ ఆఫ్ బరోడా వంటి ప్రభుత్వ బ్యాంకుల్లో నగదు డిపాజిట్లు, విత్‌డ్రాయల్స్, చెక్కు క్లియరెన్స్ వంటి సేవలు స్తంభించనున్నాయి.

అయితే, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, యాక్సిస్ వంటి ప్రైవేట్ రంగ బ్యాంకులు యథావిధిగా పనిచేస్తాయి. వాటి ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొనడం లేదు. యూపీఐ, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ సేవలకు పెద్దగా ఇబ్బందులు ఉండకపోవచ్చని అంచనా. కానీ, కొన్ని ప్రాంతాల్లో ఏటీఎంలలో నగదు కొరత ఏర్పడే అవకాశం ఉంది.ఇప్పటికే పలు ప్రభుత్వ బ్యాంకులు తమ కార్యకలాపాలపై సమ్మె ప్రభావం ఉండొచ్చని స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇచ్చాయి. ప్రతి నెలా మొదటి, మూడు, ఐదో శనివారాలు బ్యాంకులు పనిచేస్తున్నాయి. అన్ని శనివారాలను సెలవు దినాలుగా ప్రకటించాలన్నది ఉద్యోగ సంఘాల ప్రధాన డిమాండ్. దీనిపై ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్‌తో ఒప్పందం కుదిరినా, ప్రభుత్వం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలుపై మోదీకి ధర్మాన లేఖ

(మొదటి పేజి తరువాయి)

ఆధునికీకరణ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేశారు" అని ఆయన అన్నారు. భూ రికార్డులను ఆధునికీకరించాల్సిన అవసరం ఎంతో ఉందని తెలిపారు. మీరు తెచ్చిన చట్టాన్ని ఆంధ్రప్రదేశ్‌లో గత జగన్ ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిందని, 2024లో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ చట్టాన్ని రద్దు చేసిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ ద్వారా ప్రతిపాదించిన ముసాయిదా చట్టాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రులతో మీరు ఒక సమావేశం ఏర్పాటు చేసి ఈ చట్టం అమలును సమీక్షించాలని ధర్మాన ప్రసాదరావు ప్రధాని మోదీని లేఖలో కోరారు.

# భారత్‌తో మాది చారిత్రక బంధం

## : రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపిన ట్రంప్

న్యూఢిల్లీ :**జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్)**

భారత్ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రభుత్వానికి, ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలోనే అత్యంత పురాతన, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలుగా అమెరికా, భారత్‌ల మధ్య చారిత్రాత్మక బంధం ఉందని ఆయన కొనియాడారు. సోమవారం ట్రంప్ సందేశాన్ని భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ లో పంచుకుంది. "మీ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమెరికా ప్రజల తరఫున భారత ప్రభుత్వానికి, ప్రజలకు నా హృదయపూర్వక అభినందనలు" అని ట్రంప్ తన సందేశంలో పేర్కొన్నారు.అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా భారత ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఏడాదిలో ఉమ్మడి లక్ష్యాల సాధనకు కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నట్లు ఆయన ఆకాంక్షించారు. "రక్షణ, ఇంధనం, కీలక ఖనిజాలు, అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ రంగాల్లో మన మధ్య బలమైన సహకారం ఉంది. క్వాడ్ వేదికగా బహుళస్థాయి భాగస్వామ్యంతో ఇరు దేశాలకు, ఇండో-పసిఫిక్ ప్రాంతానికి ప్రయోజనం చేకూరుతోంది" అని రూబియో తన ప్రకటనలో వివరించారు.భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి, దేశం సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిన రోజుకు గుర్తుగా ప్రతి ఏటా జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటారు. రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్య సంప్రదాయాలను చాటుతూ దేశ రాజధాని ఢిల్లీలో జాతీయ పరేడ్, దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహిస్తారు.

# విజయవాడ లోక్‌భవన్‌లో ఎట్‌హోం

(మొదటి పేజి తరువాయి)



కొల్లు రవీంద్ర, సవిత, ఎమ్మెల్యేలు, ఎంపీలు, జడ్జీలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు నేతలు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీ లోక్ భవన్‌లో గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఏర్పాటు చేసిన ఎట్ హోమ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. సీఎం చంద్రబాబుతో పాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి హాజరుకాగా.. పవన్ కల్యాణ్‌తో పాటు ఆయన సతీమణి అన్నా కొణెదల కూడా ఈ తేనీటి విందులో పాల్గొన్నారు. ఇక, ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, రాజకీయ నేతలు పాల్గొన్నారు. టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్.. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే. ఈశ్వరయ్య.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్.. శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ సహా తదితరులు హాజరయ్యారు.అతిథులతో మమేకమై గవర్నర్ అబ్దుల్ నజీర్ అభివాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ ప్రాముఖ్యతపై నేతలు పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు.

# పాలనలో సాంకేతికత వినియోగం

(మొదటి పేజి తరువాయి)

ప్రోత్సహించాలని నిర్దేశించారు. 2026ను టెక్నాలజీ డ్రివెన్ డెసిషన్ మేకింగ్ ఇయర్‌గా చంద్రబాబు అభివర్ణించారు. కృత్రిమ మేధను వినియోగించడం ద్వారా ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. డేటా డ్రివెన్ గవర్నెన్స్‌పై మరింత దృష్టి సారిస్తామని వెల్లడించారు. కాగా, మన మిత్ర-వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 878 ప్రభుత్వ సేవలను అందిస్తున్నామని, ఇప్పటి వరకూ కోటీ43 లక్షల మంది ఈ సేవలను వినియోగించుకున్నారని అధికారులు సీఎంకు వివరించారు. వైద్యం, వ్యవసాయం, రెవెన్యూ, రహదారులు, ఆర్టీవీ, అగ్నిమాపక శాఖల పనితీరుపై సీఎం సమీక్షించారు.

# కల్తీ నెయ్యి కేసులో ముగిసిన సిట్ విచారణ.. ఛార్జ్‌షీట్‌పై ఉత్కంఠ

నెల్లూరు, జనవరి 23: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వేంకటేశుడి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడారనే ఆరోపణలు తీవ్ర సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కల్తీ నెయ్యి కేసుకు సంబంధించి ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) తమ విచారణను ముగించింది. శుక్రవారం నాడు నెల్లూరు ఏసీబీ కోర్టులో) సిట్ అధికారులు ఛార్జ్‌షీటు దాఖలు చేసే అవకాశం ఉంది. గత 15 నెలలుగా 12 రాష్ట్రాల్లో ఈ కేసు విచారణ సాగింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసు విచారణకు సిట్‌ను నియమించగా, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం సీబీఐ నేతృత్వంలో ఐదుగురు సభ్యుల ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది.మొదట్లో తమిళనాడులోనే కేసు మూలాలు ఉన్నాయని దర్యాప్తు బృందాలు భావించాయి. తీగలాగితే ఉత్తరాఖండ్ రాష్ట్రానికి చెందిన భోలేబాబా ఆర్గానిక్ డైరీ డైరెక్టర్లు పొమిల్ జైన్, విపిన్ జైన్‌ల డొంక కదిలింది. వారినే కల్తీ నెయ్యి కేసులో కీలక సూత్రధారులుగా దర్యాప్తు బృందాలు గుర్తించాయి. ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఢిల్లీ, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర, హరియాణా తదితర 12 రాష్ట్రాలకు చెందిన సంస్థలు, వ్యక్తుల హస్తం ఈ కేసులో ఉన్నట్టు వెల్లడైంది. విచారణలో సీబీఐకి చెందిన డీఎస్పీలు, సీఐలతో పాటు రాష్ట్రానికి చెందిన 30 మంది అధికారులు పాల్గొన్నారు.కల్తీ నెయ్యికి రసాయనాల కొనుగోళ్లు, టీటీడీ నుంచి నగదు ఎవరెవరికి చెల్లించారు? కల్తీ నెయ్యి అని తెలిసినా.. తిరుమలకు అనుమతించిన వారెవరు? ఎంత మొత్తాలు లంచంగా తీసుకున్నారు? అనే అంశాలపై పూర్తిస్థాయి విచారణ జరిగింది. తొలి ఛార్జ్‌షీటులో 24 మందిని నిందితులుగా పేర్కొన్న దర్యాప్తు బృందాలు.. మరో 12 మంది హస్తం ఉన్నట్టు కోర్టుకు తెలిపాయి. వైసీపీ హయాంలో టీటీడీ పెద్దలు, అధికారుల్లో ఎవరిని నిందితులుగా చేరుస్తున్నారనే విషయంపై ఉత్కంఠ నెలకొంది

## కాల్వబుగ్గ గ్రామంలో అనుమాన స్థితిలో మహిళ మృతి




**ఓర్వకల్లు ప్రతినిధి, జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం 26వ తేదీ నాడు ఓర్వకల్లు మండలము, కాల్వబుగ్గ గ్రామము లోని మసీదు పక్కన ఉన్న ఒక ఇంట్లో కళావతి, వయసు సుమారు 40 సం!! లు అను మహిళ అనుమానాస్పద స్తితి లో చనిపోయి ఉండినది. ఆమె చనిపోయి సుమారు 4 లేదా 5 రోజులు అయి ఉండవచ్చును, అని కాల్వ-2 VRO ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం ప్రారంభించడం అయినది. ఆమె భర్త పేరు వడ్డే ఆంజనేయులు అని తెలిసినది. కళావతి గురించి కానీ, ఆమె భర్త గురిచి కానీ ఏదయినా సమాచారం తెలిసిన ఎడల ఓర్వకల్లు మండల ఎస్సై సునీల్ కుమార్ కి ఫోన్ చేయవలసిన నెంబర్(9121101067)కి ఫోన్ చేసి తెలపగలరు.ఓర్వకల్ ఎస్సై సునీల్ కుమార్

## మోడల్ స్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవం జాతీయజెండా ఆవిష్కరణ




**ఓర్వకల్లు ప్రతినిధి, జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండల కేంద్రంలో మోడల్ స్కూల్ నందు77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకోని ఓర్వకల్లు మోడల్ స్కూల్ నందుప్రిన్సిపల్ చేతుల మీదగా జాతీయ జెండాను పతాకావిష్కరణ నిర్వహించడం జరిగినది. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మాట్లాడుతూఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు పోరాడి సాధించిన స్వాతంత్రము తదుపరి మనదేశంలో పరిపాలన సాగించుటకు అవసరమైన నిర్దిష్ట ప్రణాళికలు,విధానాలు, ప్రాథమిక హక్కులు ఆదేశ సూత్రాల రూపకల్పన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన 1949 నవంబర్ 26 లో ప్రారంభంచి రాజ్యాంగం రూపొందించడం జరిగినది,ఈ రాజ్యాంగం 1950 జనవరి 26వ తేదీన నుండి అమల్లోకి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని గణతంత్ర దినోత్సవంవేడుకలు నిర్వహించు కోవడం జరుగుచున్నది. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ కు సంబంధించిన ప్రిన్సిపల్ మరియు మోడల్ స్కూల్ సిబ్బంది విద్యార్థులు అందరూ కలిసి జాతీయ పతాకాన్ని జండా ఆవిష్కరణ చేయడం జరిగింది మోడల్ స్కూల్ విద్యార్థులకు స్వీట్లు పంచడం జరిగింది

## ఓర్వకల్లు ఎంపీడీవో ఆఫీస్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**ఓర్వకల్లు ప్రతినిధి, జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండల కేంద్రంలో సోమవారం రోజున,77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయం ఓర్వకల్లు యందు ఎంపీడీవో ఎం నాగ అనసూయ చే పతాకావిష్కరణ గావించడం జరిగినది.ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు పోరాడి సాధించిన స్వాతంత్రము తదుపరి మనదేశంలో పరిపాలన సాగించుటకు అవసరమైన నిర్దిష్ట ప్రణాళికలు,విధానాలు, ప్రాథమిక హక్కులు ఆదేశ సూత్రాల రూపకల్పన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన 1949 నవంబర్ 26 లో ప్రారంభంచి రాజ్యాంగం రూపొందించడం జరిగినది ఈ రాజ్యాంగం 1950 జనవరి 26వ తేదీన నుండి అమల్లోకి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించు కోవడం జరుగుచున్నది. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ పథక సిబ్బంది, మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది అందరూ జెండా ఆవిష్కరణలోపాల్గొనడం జరిగినది

## రిపబ్లిక్ డే సెలవును ఉల్లంఘించిన శశి కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి

**పి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు పవన్ నాయుడు డిమాండ్**



**తూర్పుగోదావరి ప్రతినిధి, జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం రోజు,రిపబ్లిక్ డే వంటి జాతీయ ప్రాముఖ్యత కలిగిన ప్రభుత్వ సెలవు రోజున కూడా విద్యార్థులను కళాశాలకు పిలిపించి, ప్రత్యేక తరగతులు పేరిట అక్రమంగా క్లాసులు నిర్వహిస్తున్న శశి కళాశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘిస్తోందని ఇటువంటి కళాశాలలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు జాతీయ పండుగ రోజున విద్యార్థులకు సెలవు ఇవ్వాల్సిన బాధ్యతను విస్మరించి, విద్యార్థుల పై ఒత్తిడి తీసుకువచ్చి తరగతులు నిర్వహించడం విద్యా చట్టాలకు, మానవీయ విలువలకు, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అని విమర్శించారు.ప్రభుత్వ ఆదేశాలను తృణప్రాయంగా భావిస్తూ, విద్యార్థుల హక్కులను కాలరాస్తున్న శశి కళాశాల యాజమాన్యం పై తక్షణమే విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులుగా నియమితులైన కాటసాని శివ నరసింహ రెడ్డి కి అభినందనలు

**కల్లూరు ప్రతినిధి, జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం రోజువైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి కుమారుడు కాటసాని శివ నరసింహ రెడ్డి కి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా పాణ్యం నియోజకవర్గంలోని యువకులు,నాయకులు కార్యకర్తలు కాటసాని అభిమానులు భారీ ఎత్తున సంఖ్యలో కాటసాని రాంభూపాల్ రెడ్డి నివాసానికి చేరుకొని గజ మాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.
కాటసాని శివ నరసింహారెడ్డి మాట్లాడుతూ
ముందుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నిరుద్యోగులకు ఉద్యోగాల అవకాశాలు కల్పించకుండా మోసం చేశారని ఆయన అన్నారు.ప్రతి ఏడాదికి జాబు క్యాలెండర్ ప్రకటిస్తామని నమ్మించి మోసం చేశారని కాటసాని శివ నరసింహారెడ్డి మండిపడ్డారు.
మంత్రి నారా లోకేష్ యువగలం పాదయాత్రలో యువత



నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చారని, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను అందిస్తామని ఇప్పటికీ అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.
రానున్న రోజుల్లో యువత సమస్యలపై ఉద్యోగ అవకాశాల పై కుటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.
రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర



యువజన విభాగం ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి తెలిపారు

## బివి జి రాంజీ పేరును రద్దు చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి వినతి

**కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాడి రాజ్యాంగాన్ని రక్షించుకుందాం**

**ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న**




**ఓర్వకల్ ప్రతినిధి, జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం రిపబ్లిక్ డే సందర్భంగా ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి ఎస్ మధుసూదన్ అధ్యక్షతన నన్నూరు గ్రామం బి ఆర్ అంబేద్కర్ కి బివి జిరాంజీ పేరును రద్దు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న సంగం మండల నాయకులు టి మల్లేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం వారు మాట్లాడుతూ 140 కోట్ల మంది ప్రజల ఆరాధ్య దైవమైన మహాత్మా గాంధీ పేరు పై ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని మార్చడం సిగ్గుచేటయిన విషయమని విమర్శించారు కేంద్ర ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా కట్టబెడుతుందని అన్నారు రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి నిర్వీర్యం చేస్తున్నారని రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని వాటికి వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల కార్యకర్తలు రాము ఎర్రమల జగన్నాథం ఆంజనేయులు నాగరాజు మధు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## పదో తరగతి విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేత



**బండి ఆత్మకూరు, జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్) :-** మండలంలోని సంత జూటూరు జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పదో తరగతి విద్యార్థిని, విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేశారు. విద్యా కమిటీ చైర్మన్ గ్రామానికి చెందిన కే.జీవన్ కుమార్, మాజీ సర్పంచ్ భవనాసి వేద నాయక, అసిస్టెంట్ ఇంజనీర్ భవననాసి చలమయ్యలు గ్రామ పెద్దలతో కలిసి పదో తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ప్యాడ్, స్కేలు, పెన్నులు, పెన్సిల్లు పంపిణీ చేశారు. 77వ గణతంత్ర వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన అసిస్టెంట్ ఇంజనీర్ భవనాసి చలమయ్య తన సొంత నిధులతో ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులు మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధిస్తే రూ 5000, ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధిస్తే రూ 4000 నగదు బహుమతులు అందిస్తామని ప్రకటించారు.దీంతో పాఠశాలలోని ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యా కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ బహుమతులను వచ్చే ఆగస్టు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాఠశాలలో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత, సాధించిన రెండ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భవనాసి సుకుమార్, బేతి జయ సూర్య రాజు,న్యాయవాది మధు శేఖర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారుఉత్తీర్ణత

## కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 26)**
కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, కర్నూలు జిల్లా పోలీసు అధికారి విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ తో కలిసి పరేడ్‌ను వీక్షించి, సాయుధ దళాల నుంచి గౌరవ వందనాన్ని



స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న వివిధ పథకాలపై సందేశాన్ని చదివి వినిపించారు.
గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను సత్కరించారు. అలాగే విధులలో ఉత్తమ సేవలందించిన పోలీసు సిబ్బంది, అధికారులు మరియు వివిధ శాఖల ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్, సదరన్



రీజియన్ హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, డిఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు

## రాచరిక బ్రిటిష్ పాలకుల నుండి విముక్తి -న్యాయ కళాశాల చైర్మన్ రామ్ రెడ్డి సూచన

**అనంతపురం న్యాయవిభాగం, జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలోని విజయనగర న్యాయ కళాశాలలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా సోమవారం న్యాయ కళాశాలలో చైర్మన్ రామ్ రెడ్డిత్రివర్ణ పతాక జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రామ్ రెడ్డి మాట్లాడుతూ 77వ గణతంత్ర వేడుకలు జరుపుకోవడం సంతోషకరమని తెలిపారు. అందులో భాగంగాభారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారని 1950 జనవరి 26న రాచరిక బ్రిటిష్ పాలకుల నుండి విముక్తి పొంది దేశ పరిపాలన కొరకు సొంత రాజ్యాంగాన్ని అమలుపరచడాన్ని "భారత గణతంత్ర దినోత్సవం"అంటారన్నారు. మన భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని కొనియాడారు. కళాశాలలోని బోధన మరియు బోధ నేతర సిబ్బందికి, న్యాయ విద్యార్థులందరికీ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.

**ప్రపంచంలో కెల్లా అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగం**

జూనియర్ న్యాయ విద్యార్థులు నరేష్ కుమార్, సుధీర్,బసవరాజ్,వెంకటేష్ మాట్లాడుతూ మన రాజ్యాంగం ప్రపంచంలో కెల్లా అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగం అని తెలియజేశారు. ఈ రాజ్యాంగం వల్లనే




మనకు స్వేచ్ఛగా జీవించడానికి హక్కులు లభించాయని సూచించారు. అంతేకాక మనం ఇంత స్వేచ్ఛగా ధైర్యంగా బ్రతకడానికి మన దేశ సైనికులు,స్వాతంత్ర పోరాట ధీరులు,ముఖ్య కారణమని, అయినప్పటికీ నేటికీ మనదేశంలో పేదరికం అవినీతి,నిరుద్యోగం,మహిళలభద్రత,రైతులు ఆత్మహత్యలు వంటి ఎన్నో సమస్యలు పెరిగిపోతున్నాయని వీటన్నింటినీ అధిగమించడానికి మనమందరం కలిసి పోరాడాలని అప్పుడే మన దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలియజేశారు.కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం బోధన సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా భారత్ గణతంత్ర దినోత్సవం

### అహుడా చైర్మన్ టీసీ వరుణ్



**అనంతపురం కార్పొరేషన్, జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్):** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జనసేన పార్టీ ఆధ్వర్యంలో అనంతపురము నగరంలోని సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన ఉమ్మడి అనంతపురము జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టీసి వరుణ్ విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా టి.సి.వరుణ్, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవిస్తూ దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ దేశభక్తి, ప్రజాసేవ లక్ష్యాలతో ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర, జిల్లా కమిటీ నాయకులు, డివిజన్ ఇంచార్జ్ లు, వీరమహిళలు, జనసైనికులు పార్టీ శ్రేణులు మెగా అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏపీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో గణతంత్ర దినోత్సవం వేడుకలు







**గుత్తి జనవరి 26( రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని ఏపీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ ఈ సందర్భంగా ప్రిన్సిపల్ తిరుచానూరు స్వాతి మాట్లాడుతూ 77వ గణతంత్ర వేడుకలు జరుపుకోవడం సంతోషకరమని తెలిపారు. అందులో భాగంగా భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారని 1950 జనవరి 26న రాచరిక బ్రిటిష్ పాలకుల నుండి విముక్తి పొంది దేశ పరిపాలన కొరకు సొంత రాజ్యాంగాన్ని అమలుపరచడాన్ని "భారత గణతంత్ర దినోత్సవం మన భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని కొనియాడారు పాఠశాలలో వ్యాసరచన పోటీలు ముగ్గుల పోటీలు ఆటల పోటీలను నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ తిరుచానూరు స్వాతి తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థినులకు బహుమతుల అందజేశారు

## ఘనంగా రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలో జాతీయ జెండా ఎగురవేసిన ముక్కా రూపానంద రెడ్డి.

**ఓబులవారిపల్లి జనవరి 26 రిపబ్లిక్ న్యూస్.**



ఓబులవారిపల్లి మండలం ముక్కు వారి పల్లి లోఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను కూడా చైర్మన్ టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానందరెడ్డి, ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది, ముక్కవారిపల్లి సచివాలయంలో సోమవారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం త్రివర్ణ పతాకం జాతీయ జెండాను ఆవిష్కరించారు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలుపరిచిన రోజు జనవరి 26 అన్నారు, ప్రతి ఒక్కరికి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించాలని మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా సాధ్యమైంది అన్నారు ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి, పంచాయతీ అధికారులు సర్పంచ్ రవి,ఇంద్రారెడ్డి, మరియు కుటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు.



**అందోల్ జనవరి 26 ( రిపబ్లిక్ న్యూస్)** అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆరో వార్డు మైనార్టీ నాయకుడు కటికే ఖాజా కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో చేరాడు. అంతేకాకుండా 14 వ వార్డు లో మరో అభ్యర్థి భుజంగం రావు వారి వెంట వారి అనుచరులతో పాటు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీకి మారడానికి కారణాలు కాంగ్రెస్ పార్టీలో నేనంటే నేను సై అంటూ నాయకులు తరుణంలో ఆశావాగులకు ఎవరికి టికెట్టు వరిస్తుందో తెలియని అయోమయ పరిస్థితిలో కాంగ్రెస్ శ్రేణులు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ప్రజల్లో చాలా వ్యతిరేకత మొదలైందనీ ప్రజల యొక్క స్పందన కెసిఆర్ కెసిఆర్ రావాలంటూ ప్రజలు కోరుకుంటున్నారు ఎలాగైనా ఈసారి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో కౌన్సిలర్ను గెలిపిస్తామని చేరిన అభ్యర్థులు సంతోష వ్యక్తపరిచారు.

# వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప

**అనంతపురం సంక్షేమం, జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురము ఉమ్మడి జిల్లా సైనిక్ వెల్ఫేర్ కార్యాలయంలో లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సోమవారం ఆర్మీ వెటరన్స్ డే నిర్వహణ - 75 సంవత్సరాలు పై బడిన ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ వెటరన్స్ ను సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప సన్మానం చేశారు.

**సైనిక్ బోర్డుసంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి**

ఈసందర్భంగా సైనిక సంక్షేమ అధికారి మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఆర్మీ వెటరన్స్ డే సందర్భంగా సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయం ఏర్పాటు చేసిన వెటరన్స్ మెమెంటోస్ అందించి సన్మానం చేయడం గర్వకారణమన్నారు. దేశ స్వేచ్ఛ, భద్రత, సార్వభౌమత్వం కోసం నిరంతరం సేవ చేసిన మన వెటరన్స్, వీర నారీలు, మాజీ సైనికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం, సైనిక సంక్షేమ శాఖ, జిల్లా యంత్రాంగం, కేంద్రీయ సైనిక్ బోర్డు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని, సద్వినియోగం చేసుకోండని తెలిపారు. జిల్లా సైనిక కార్యాలయంలో మాజీ సైనికుల పెన్షన్ల సమస్యను వెంటనే పరిష్కరించడానికి స్పర్శ్ కామన్ సర్వీస్ సెంటర్ ను ఏర్పాటు చేసి ఉచిత సేవలు అందిస్తున్నామని తెలియజేశారు. అందులో భాగంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రతి శనివారం ఉచిత న్యాయ సేవలను లీగల్ సర్వీసెస్ క్లినిక్ ఏర్పాటు ద్వారా అందిస్తున్నామన్నారు. ల్యాండ్ సమస్యలను ప్రతి సోమవారం కలెక్టరేట్ రెవిన్యూ భవన్



లో రెవిన్యూ క్లినిక్ ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. మాజీ సైనికుల భూముల కోసం 164 మంది అర్హులైన జాబితాను కలెక్టర్ కు పంపామని చెప్పారు. ఆర్మీ వెటరన్ అనేది కేవలం ఒక హోదా కాదు అది త్యాగానికి ప్రతీక, క్రమశిక్షణకు మారుపేరన్నారు. దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం. మీరు యుద్ధభూమిలో ఉన్నా, సరిహద్దుల్లో ఉన్నా, కుటుంబాలకు దూరంగా ఉన్నా, దేశం కోసం మీ కర్తవ్యాన్ని ఎప్పుడూ ముందుగా ఉంచారని, వెటరన్స్ జీవితాలు మనకు నేర్పేది కేవలం దేశభక్తి మాత్రమే కాదు, నిజాయితీ, బాధ్యత, సమయపాలన, కర్తవ్యనిష్ఠ కూడా నేర్పుతాయన్నారు. వెటరన్స్‌ను గౌరవించడం అంటే, కేవలం ఒక రోజుకు పరిమితం కాకుండా, వారి సంక్షేమాన్ని ఎల్లప్పుడూ మన బాధ్యతగా భావించడం చేయాలన్నారు. మన వెటరన్స్‌కు నేను వినమ్రంగా సెల్యూట్ చేస్తూ, మీ సేవలకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందన్నారు. మాజీ సైనికుల సంఘం నాయకులు కెప్టెన్ షేకన్న, విశ్వేశ్వర రావు, వెటరన్స్ కార్యాలయం సిబ్బంది గిరీష్, బాబా ఫక్రుద్దీన్, అమర్, అనిల్, రమ పాల్గొన్నారు.



# పాములపాడు మండలంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా.

**పాములపాడు జనవరి 26 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోనీ, 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రెవెన్యూ కార్యాలయం దగ్గర తహసిల్దార్- జి.సుభద్రమ్మ, పోలీస్ స్టేషన్ దగ్గర ఎస్ఐ- పి.తిరుపాలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం దగ్గర ప్రిన్సిపాల్- ఎం.రాజ్యలక్ష్మి, జిల్లా పరిషత్ హైస్కూల్ దగ్గర హెచ్ఎం-ఎన్.శ్రీధర్ రెడ్డి, శ్రీ వివేకానంద విద్యా విహార్ హై స్కూల్ దగ్గర కరస్పాండెంట్- ఆర్ఎస్ఆర్.గోపాల్, గ్రంథాలయం దగ్గర లైబ్రరీ రియల్ సి.వి.కృష్ణారెడ్డి, వేంపెంట గ్రామ సచివాలయం దగ్గర సర్పంచ్ వై.మాణిక్యమ్మ, తదితర ప్రభుత్వ కార్యాలయం దగ్గర మువ్వన్నెల జాతీయ జెండాను ఎగరవేసి, రెపరెపలాడించడం జరిగింది. 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాములపాడులోని, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం దగ్గర బిసిల జాతీయ ప్రధాన కార్యదర్శి-డాక్టర్ బత్తుల సంజీవరాయుడు ఆధ్వర్యంలో జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లమల అబ్రహం, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, బిజెపి మండల అధ్యక్షుడు రాయపాటి మురళీమోహన్, బిజెపి జిల్లా నాయకులు చల్లా దామోదర్ రెడ్డి, సోషల్ వర్కర్ కలపండి నాగరాజు, బీసీ సంఘం నాయకుడు జి.సాయి కృష్ణ, సోషల్ మీడియా ప్రతినిధులు గోవిందు, మోసే, దక్కా శ్రీకాంత్, ఏసన్న తదితరులతో కలిసి "రాయలసీమ వెనుకబాటుతనం- మన కర్తవ్యం" కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. లింగాల జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు సోషల్ వర్కర్, నవీన్ కుమార్ గౌడ్ నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు కంభం మోహన్ గౌడ్, రిటైర్డ్ గవర్నమెంట్



టీచర్ వై.దానమయ్య, తదితర నాయకులతో కలిసి 7 అంగన్వాడి కేంద్రాలకు కుక్కర్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ జి.సుభద్రమ్మ, డిప్యూటీ తహసిల్దార్ పఠాన్ బాబు, ఎస్ఐ పి.తిరుపాలు, కేజీబీ ప్రిన్సిపాల్ ఎం.రాజ్యలక్ష్మి, జడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఎన్.శ్రీధర్ రెడ్డి, శ్రీ వివేకానంద విద్యా విహార్ హై స్కూల్ కరక్పాండెంట్ ఆర్ఎస్ఆర్.గోపాల్, గ్రంథాలయ అధికారి సి.వి.కృష్ణారెడ్డి, తదితరులు మాట్లాడుతూ మన రాజ్యాంగం చూపించిన మార్గంలో నడుచుకుంటూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరం మన వంతు బాధ్యత నిర్వర్తిద్దాం. మన హక్కులతో పాటు మనపై ఉన్న బాధ్యతలను గుర్తు చేసే రోజు ఇది. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులందరికీ ఈ సందర్భంగా వినమ్ర వందనం చేస్తూ, మన రాజ్యాంగ విలువలు ఎల్లప్పుడూ మనకు దారి చూపాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం. దేశం గొప్పగా ఉండాలంటే ముందుగా పౌరులు బాధ్యతగా ఉండాలి. దేశాన్ని ప్రేమించడం మాటల్లో కాదు, మన పనుల్లో, మన నడవడిలో కనిపించాలి. ఒక్క రోజు దేశం గురించి ఆలోచించడం కాదు, ప్రతి రోజు దేశం కోసం జీవించడమే నిజమైన దేశ భక్తి. మన రాజ్యాంగ విలువలే మన గుర్తింపు, మన గౌరవం, మన గమ్యం. భారతీయుడిగా పుట్టడం గర్వం, మంచి భారతీయుడిగా జీవించడం బాధ్యత అని, ప్రతి ఒక్కరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ డిటి- ఎస్.సుప్రియ, ఏ ఎస్ఓ- ఎస్.తేజశ్రీ, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం అధ్యాపకులు మరియు ఉపాధ్యాయులు బి.ఈరమ్మ, భవాని, రాజేశ్వరమ్మ, సువర్ణ, ,జి.సోనియాదేవి, జి.శ్యామల, శశికళ, కే.కళ్యాణి, కె.జయమ్మ, వై.వి.అనురాధ, రాధమ్మ, వై.వి.రమణమ్మ, ప్రవీణ, నవ్నీత్, ఎస్.రమాదేవి, మాస్, కె.శైలజ మనిషా, నౌషిత్, జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు హైమావతి, శారద, మనోరంజని, స్వామి శేఖర్, దామరేకుల.రవి, సుబ్బ నాయక్, రాంప్రసాద్, నజీర్ భాష, శ్రీనివాసులు, ఖాజా హుసేన్, ద్రాక్షాయిని భాయి, సుహాసిని, చిన్న భారతి, శివనాగ లక్ష్మి, కె.రాజశేఖర్, విజయబాబు, ఏ.సుధాకర్, మల్లిక, మురళి, రంగారెడ్డి, రామకృష్ణ, రవీంద్రబాబు, రమణి బాయి, భవిత పాఠశాల ఉపాధ్యాయులు శంషుద్దీన్, రామ్మూర్తి, హెడ్ కానిస్టేబుల్ బి.వి.రమణ, కానిస్టేబుల్ చెన్నయ్య, మండల డీలర్ల సంఘం నాయకులు-జి.నాగభూషణరావు, ఎస్.టీ.హుసేన్, సునీల్, ఎం.శేఖర్, వీఆర్వోలు శివన్న, హుసేన్ సాహెబ్, ముర్తుజా, వేంపెంట గ్రామ వార్డ్ మెంబర్లు-లెనిన్ బాబు, గంట.రమేష్, జోసెఫ్, విజయలక్ష్మి, రఘునాయక్, సత్యనారాయణ, షాలు, నాయకులు నెమలి రమణారెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో
# ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు





**పాణ్యం ప్రతినిధి, జనవరి,26,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**స్థానిక పాణ్యం నియోజకవర్గ పరిధిలో పలు ప్రభుత్వ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా ఆర్ జి యమ్ ఇంజనీరింగ్ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో జాతీయ జెండాను కళాశాల చైర్మన్ డా. యం. శాంతిరాముడు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను, ప్రజాస్వామ్య విలువలను విద్యార్థులు అలవర్చుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. విద్యతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యతలు విద్యార్థులలో పెంపొందించాలని సూచించారు.ఈ గర్వకారణమైన సందర్భంలో, ఉపాధ్యాయుల ప్రాధాన్యతను ప్రత్యేకంగా గుర్తు చేయదలుచుకున్నాను. ఉపాధ్యాయులే నిజమైన అర్థంలో భారతదేశానికి పునాదిస్థంభాలు. వారు యువ మనసులను తీర్చిదిద్దుతారు, వ్యక్తిత్వాన్ని నిర్మిస్తారు, విలువలను పెంపొందిస్తారు. ఉపాధ్యాయులను గౌరవించి, వారికి శక్తినిచ్చినప్పుడే ఒక దేశం అభివృద్ధి చెందుతుంది. ఆర్ జి యమ్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్‌లో, ఉపాధ్యాయులను మేము దేశ నిర్మాతలుగా భావిస్తాము. వారి మార్గదర్శకత్వం, అంకితభావం భవిష్యత్ తరాలకు వెలుగునిచ్చే దీపాలవంటివి.భారతదేశం ప్రాచీన జ్ఞానం, సంపన్న వారసత్వానికి నిలయం. వేదాలు భారతదేశానికి లభించిన దైవిక వరం. అవి మానవాళికి శాశ్వతమైన జ్ఞానాన్ని అందిస్తూ, సత్యం, క్రమశిక్షణ, సామరస్యం మరియు జ్ఞానానికి గౌరవం వంటి విలువలను మనకు బోధిస్తాయి. వేల సంవత్సరాలుగా ఈ ఆధ్యాత్మిక, బౌద్ధిక



వారసత్వం మన సంస్కృతిని దిశానిర్దేశం చేస్తూ, ఈరోజు కూడా ప్రపంచాన్ని ప్రేరేపిస్తోంది. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యతలను కూడా అలవర్చుకోవాలని సూచించారు. దేశానికి ఉపయోగపడే నైపుణ్యాలను పెంపొందించుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారికి 2కోట్లవిరాళంగా అందించిన. జింపెక్స్ కంపెనీ అధినేత ఆర్ఎస్ గోయంక.



**ఓబులవారిపల్లి జనవరి 26 రిపబ్లిక్ న్యూస్.**ప్రముఖ పారిశ్రామికవేత్త జింపెక్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత ఆర్.ఎస్. గోయంక కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వాములు వారి దేవస్థానము ట్రస్టుకు రెండు కోట్ల రూపాయలు విరాళం అందజేసి శ్రీవారి పైన ఉన్న భక్తిని చాటుకున్నారు. పిలిస్తే పలికే కొంగుబంగారం కోర్కెలు తీర్చే. శ్రీ వెంకటేశ్వర స్వామి మొక్కుబడిగా ఆయన కోరికలు తీరినందుకు ఈ ఆర్థిక విరాళం అందజేసినట్లు తెలిపారు ప్రపంచ దేశాలలో కలియుగ దైవం వెంకటేశ్వర స్వామికి ఉన్న ఆదరణ అపారమైన నమ్మకం ఆ దేవాలయానికి ఉన్న ఆదరణ అచంచలమైనది విశ్వాసమైనది భక్తిని పెంపొందించే ప్రజలకు శ్రీ వెంకటేశ్వర స్వాములు వారు ఇచ్చే దీవెనలతో నేటికీ విరాజిల్లుతూ భక్తుల విశ్వాసాన్ని నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల కోరికలు తీరుస్తూ శ్రీవారి ఆశీస్సులు ఎల్లవేళలా భక్తులకు ఉండడంతో నేటికి ని అంచలంచలుగా తిరుమల అభివృద్ధి చెందుతూ ప్రజలకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి ప్రపంచ దేశాల్లోనే తిరుమల దేవస్థానం కీర్తి ప్రతిష్టలు అగ్ర తాంబూలాన్ని అందుకుంటున్నాయని అనడంలో అతిశయోక్తి లేదని పలువురు భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు అందుకే భక్తులు కోట్లాది రూపాయలు శ్రీవారి హుండీలలో జమ చేస్తూ కోరికలు తీర్చుకుంటున్నారని వారు తెలిపారు,స్వాములు వారికి రెండు కోట్ల రూపాయలు విరాళం అందజేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని జింపెక్స్ ఏజెన్సీ సభ్యులు తెలుగుదేశం సీనియర్ నాయకులు మాచినేని విశ్వేశ్వర నాయుడు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పలువురు జింపెక్స్ కంపెనీ ఉద్యోగులు పాల్గొన్నారు

## డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నిర్లక్ష్యం దళితుల ఆవేదన



**గుత్తి జనవరి 26( రిపబ్లిక్ న్యూస్)**



అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో జనవరి 26న 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించేందుకు దళితులు వెళ్లగా, అక్కడ విగ్రహం వద్ద మరియు పరిసర ప్రాంతంలో గత కొన్ని రోజులుగా చెత్త పేరుకుపోయి ఉండటం తీవ్ర ఆవేదనకు గురిచేసింది.కనీసం గణతంత్ర దినోత్సవం రోజైనా మున్సిపాలిటీ అధికారులు, వర్కర్లతో అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రం చేయించకపోవడం ఎంతో దురదృష్టకరమని దళితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగాన్ని రచించిన డా.బి.ఆర్ అంబేద్కర్‌కు ఇలాంటి నిర్లక్ష్యం చేయడం అంటే రాజ్యాంగ విలువలను, సమానత్వాన్ని అవమానపరిచినట్లేనని వారు పేర్కొన్నారు.ప్రభుత్వాలు, నాయకులు, అధికారులు రాజ్యాంగం వల్లే అధికారంలో ఉన్నారని గుర్తించలేని దుస్థితిలో ఉన్నారని, దళితులపై ఇంకా అంటరానితన భావాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఈ ఘటనపై దళిత నాయకులు, గుత్తి పట్టణంలో అంబేద్కర్ ఆశయాలతో ఉన్న యువకులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, తక్షణమే అధికారుల వైఖరి మారాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ రాయలసీమ ఇంచార్జ్ గద్దల నాగభూషణం గుంతకల్ ఇంచార్జ్ విజయ్ కొండయ్య రామాంజనేయులు మిద్దె ఓబులేష్ సుధాకర రమేష్ రంగస్వామి పుల్లయ్య వెంకటేష్ ఓబులేష్ అడవి రాముడు విజయ్ తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ సేవలకు ప్రశంస

**జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న ఎస్సై జగన్మోహన్ ,ఈవో నాగప్రసాద్ , పంచాయతీరాజ్ ఏఈ వెంకటయ్య ,భోజనం అగ్రికల్చర్ అసిస్టెంట్ రామకృష్ణ ,కానిస్టేబుళ్లు సురేష్ కుమార్, షేక్ మహమ్మద్ అన్వరుల్ల**



ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎస్సై జగన్మోహన్



ప్రశంసా పత్రాలతో ఎస్సై జగన్మోహన్, కానిస్టేబుల్ సురేష్ కుమార్, షేక్ మొహమ్మద్ అన్వరుల్లా



ప్రశంసా పత్రం అందుకుంటున్న ఈవో నాగప్రసాద్

**బండి ఆత్మకూరు, జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్):-**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు జిల్లా ఉన్న తాధికారుల నుంచి ప్రశంసలు దక్కాయి. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నంద్యాల జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియా, జిల్లా ఎస్పీ సునీల్ సేరాన్, జాయింట్ కలెక్టర్ కార్తిక్ ల చేతుల మీదుగా ఎస్సై జగన్మోహన్, బండి ఆత్మకూరు మండలం గ్రూపు దేవాలయాల అధికారి నాగ ప్రసాద్, పంచాయితీ రాజ్ ఏఈ వెంకటయ్య, భోజనం గ్రామ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ రామకృష్ణ, కానిస్టేబుల్లు సురేష్ కుమార్, ఫేక్ మహమ్మద్ అన్వరుల్లాలు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, సహచర ఉద్యోగులు వారికి అభినందనలు తెలియజేశారు. అలాగే వారి సేవలను కొనియాడుతూ వారు ప్రశంసించారు. విధుల పట్ల అంకిత భావంతో పనిచేసే ప్రతి ఒక్కరూ ప్రజల మన్ననలు పొందుతారని మండల ప్రజలు అన్నారు. ప్రజలకు సేవ చేసే భాగ్యం కొంతమందికే దక్కుతుందని అలాంటి అవకాశం వచ్చిన ప్రతి ఒక్క అధికారి ప్రజలకు మంచి సేవలు అందించి వారి మన్ననలు పొందేవిధంగా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.




ప్రశంసా పత్రం అందుకుంటున్న పంచాయతీరాజ్ ఏఈ వెంకటయ్య



ప్రశంసా పత్రం అందుకుంటున్న వీఏఏ రామకృష్ణ

### ఆయన ప్రజా సంకల్ప పాదయాత్ర
## సంకల్పం ఆదర్శనీయం
**ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు**



**కర్నూలు ప్రతినిధి, జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్):**
టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమం సామాన్యుల నుండి మేధావుల వరకు అందరూ అక్రమ అరెస్టును ఖండించారు.ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ తాను ఆనాడే చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ... చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కాంక్షను ఆకాంక్షిస్తూ సంకల్పయాత్ర చేస్తానని శపథం చేశారు.ఇందులో భాగంగానే హైదరాబాద్ నుండి బండ్ల గణేష్ సంకల్ప పాదయాత్ర తిరుమల వరకు నిర్వహిస్తున్నారు. మార్గమధ్యంలో కర్నూలు జిల్లా ఓర్వకల్లు వద్ద మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు.నిర్మాతగా ఇద్దరు రాణిస్తున్న బండ్ల గణేష్ కాలినడకనే 250 కిలోమీటర్లు పూర్తి చేయడంతో తాను శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చానని ఈ సందర్భంగా తనను కలిసిన పాత్రికేయులకు ఎమ్మెస్ రాజు తెలిపారు. సుఖాల మధ్య జీవన ప్రయాణం కొనసాగిస్తున్న బండ్ల గణేష్ చంద్రబాబు నాయుడు పై అభిమానంతో పాదయాత్ర చేపట్టడం తనకు ఎంతో ఆనందం కలిగిస్తున్నది అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి పాల్గొన్నారు.

# అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్
## రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలి

**ఇంచార్జ్ కలెక్టర్ విష్ణు చరణ్ కితాబు**

**అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ సేవలకు గుర్తింపుగా మూడు అవార్డులు ప్రదానం**

**అనంతపురం వైద్యం, జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురంలో మదర్స్ మిల్క్ బ్యాంక్ ఏర్పాటు చేయడం గొప్ప వరమని, ఇక్కడి మదర్స్ మిల్క్ బ్యాంక్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలని ఇంచార్జ్ కలెక్టర్ విష్ణు చరణ్ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అనంతపురం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో సోమవారం ఏర్పాటు చేసిన వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన మదర్స్ మిల్క్ బ్యాంక్ స్టాల్ కు జిల్లా స్థాయి గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా కలెక్టర్ విష్ణు చరణ్ స్టాల్ సందర్శించారు. మిల్క్ బ్యాంక్ ఉద్దేశం, పాల సేకరణ గురించి ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలతను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర స్థాయిలో ఇది వరకే రెండు మిల్క్ బ్యాంక్ లు ఉండగా.. తాజాగా ఇటీవల మరో మిల్క్ బ్యాంక్ ను అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. పాల సేకరణ ఎలా సేకరిస్తారో తెలుసుకున్నారు. సేకరించిన పాలను ఎలా ప్రాసెస్ చేస్తారో డాక్టర్ హేమలత వివరించారు. దీంతో కలెక్టర్ మదర్స్ మిల్క్ బ్యాంక్ పనితీరు అద్భుతమని ప్రశంసించారు. మదర్స్ మిల్క్ బ్యాంక్ కు జిల్లా స్థాయిలో బెస్ట్ అవార్డు ప్రకటించారు. మదర్స్ మిల్క్ బ్యాంక్ నిర్వాహకురాలు డాక్టర్ గుజ్జల హేమలతకు బెస్ట్



అచీవ్మెంట్ అవార్డు ప్రకటించారు. మిల్క్ బ్యాంక్ లో పని చేసే సునీతకు బెస్ట్ స్టాఫ్ నర్స్ అవార్డు అందించారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి, రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ స్ఫూర్తిగా నిలవాలని కోరుకున్నారు. మదర్స్ మిల్క్ బ్యాంక్ నిర్వహణకు సంబంధించి మూడు అవార్డులు సొంతం చేసుకున్న ఆర్.ఎం.ఓ హేమలత, మిల్క్ బ్యాంక్ సిబ్బందిని అనంతపురం జీజీహెచ్ సూపరింటెండెంట్ మల్లీశ్వరి బహినందించారు. కార్యక్రమంలో మదర్స్ మిల్క్ బ్యాంక్ నోడల్ ఆఫీసర్ భాస్కర్ నాయక్, స్టాఫ్ నర్సులు మానస, బోయ సుకన్య, హైమావతి, రమాదేవి, లత, కౌన్సిలర్ రాధ, ల్యాబ్ టెక్నీషియన్లు కామేష్, గీత, ఎం.ఎన్.ఓలు వేంకటసాయి కుమార్, నారాయణ, వలంటీర్లు మండోజీ షాహిద్ ఖాన్, ఓంనాథ్, సెక్యూరిటీ గార్డులు శోభా, నాగరాజు, శ్రీకాంత్, పల్లవి పాల్గొన్నారు.

## పేద మహిళకు నిత్యవసరాల పంపిణీ
**నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ డాక్టర్ ఎస్ నిర్మలమురళి**



**అనంతపురం ప్రతినిధి, జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్):**
పేద కుటుంబానికి చెందిన మాదమ్మా అనే మహిళకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులను నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్ ఎస్ నిర్మలమురళి అందించారు. సోమవారం ఆదర్శనగర్ లోని పుట్టినిల్లు ఆశ్రమంలో నిర్మలమురళి మాదమ్మకు రెండు నెలలకు సరిపడా ఒక బియ్యం ప్యాకెట్, 33 రకాల సరుకులను అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి కీర్తిశేషులు సిద్ధంశెట్టి పాండురంగయ్య శెట్టి, కీర్తిశేషులు ఉమామహేశ్వరి వారి జ్ఞాపకార్థం అనిలా శ్రీ రాజ్ కుమార్, రిత్విక్ సాయి, అమర్ కుమార్ వారు సహకారం అందించినట్లు తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లా కనగానపల్లికి చెందిన మాదమ్మ ఆయాగా పని చేస్తూ జీవనం సాగిస్తోంది. తన భర్త రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆమెకు ఇద్దరు పిల్లలు వారిని చదివిస్తూ, వృద్ధులైన తన తల్లిదండ్రులను మతిస్థిమితం లేని తమ్ముడిని, తన అత్త గారిని మాదమ్మే చూసుకుంటుంది. ఆమె ఆర్థిక ఇబ్బందులను గమనించి నిత్య సురభి ట్రస్టు ద్వారా సోమవారం బాధ్యతగా ఆమెకు రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందించామన్నారు. అవసరంలోనూ ఆపదలోనూ వీలున్న ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు శివ స్వామి జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శకునాలలో

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం

**ఓర్వకల్లు ప్రతినిధి, జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్)**

ఓర్వకల్ మండల పరిధిలోని శకునాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని కమతం సునీత ముఖ్యఅతిథి హోదాలో జెండాను ఆవిష్కరించారు. పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ మదన్, వైస్ చైర్మన్ సరిత, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ప్రసాద్ రెడ్డి, సోలార్ ప్రాజెక్టు ప్రతినిధులు బాద్షా ఖాన్, శివప్రసాద్, రవి అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని సునీత మాట్లాడుతూ 1950 జనవరి 26వ తేదీన భారతదేశము గణతంత్ర దేశంగా గుర్తింపు తెచ్చుకుందని.. భారతదేశానికి ప్రత్యేక రాజ్యాంగాన్ని రచించుకొని అభివృద్ధి బాటలో పయనిస్తున్నామని తెలిపారు. దేశం మనకేమిచ్చిందని కాదు దేశానికి మనం ఏమి ఇచ్చాము అనే భావనతో విద్యార్థులందరూ కూడా దేశభక్తిని పెంపొందించుకొని మంచి పౌరులుగా ఎదగాలని ఆమె సూచించారు.



హక్కులతో పాటు బాధ్యతలను నిర్వర్తిస్తే భారతదేశం ప్రపంచ దేశాలలో మొదటి స్థానంలో నిలుస్తుందని తెలిపారు. సోలార్ ప్రతినిధి శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు సోలార్ ప్రాజెక్టు అందించే సహాయ సహకారాలను అందిపుచ్చుకొని చదువుతోపాటు అన్ని



రంగాల్లో రాణించాలని కోరారు. అలాగే క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై రానున్న పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో బాలికలు ప్రదర్శించిన కోలాటం, దేశభక్తి గీతాల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు గ్రీన్కో సహకారంతో బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వ్యాయామఉపాధ్యాయులు మహమ్మద్ భాషా, నరసింహ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,ఉపాధ్యాయే తర బృందం పాల్గొన్నారు

## మండలంలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 26 రిపబ్లిక్ న్యూస్**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా పలు కార్యాలయాలపై జాతీయ జెండాను ఎగరవేశారు స్థానిక పరిపాలనా భవనం ఎదుట జడ్పిటిసి దామోదర్ రాజు, ఎంపీపీ జి రామ్మూర్తి, వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి, సాదిక్, ఎంపీడీవో లీలా మాధవి, జాతీయ జెండాను ఎగరేసి జాతి నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు. అదేవిధంగా బోయకొండలో ఈవో ఏకాంబరం ,వెలుగు కార్యాలయం ఎదుట సుబ్రహ్మణ్యం ,పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్సై నాగేశ్వరరావు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జయప్రకాష్ ఎం ఆర్ సి భవనం ఎదుట ఎంఈఓ కేశవరెడ్డి మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు పాఠశాలలలో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర సమరయోధులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలు ప్రభుత్వ ,ప్రైవేటు కార్యాలయాలకు చెందిన అధికారులు ,నాయకులు పాల్గొన్నారు.



## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**అవుకు జనవరి 26 రిపబ్లిక్ (న్యూస్)**



అవుకు మండలం వేములపాడు గ్రామానికి చెందిన మిట్టమీది నాగరాజు (31) అప్పుల బాధతో గడ్డి మందు తాగి మృతి చెందిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. భార్య సుహాసిని ఫిర్యాదు మేరకు, నాగరాజు తనకు ఉన్న 4 ఎకరాల పొలం మరియు గుత్తకు తీసుకున్న 7 ఎకరాల పొలంలో మొక్కజొన్న, వరి పంటలు సాగు చేయగా సరైన దిగుబడి రాకపోవడంతో అప్పులు తీర్చలేక తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ నెల 22న ఉదయం తన పొలంలో గడ్డి మందు తాగగా, విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కర్నూల్ ఆసుపత్రికి తీసుకెళ్లగా కర్నూల్ ఆసుపత్రి నిమిత్తం అడ్మిట్ అయ్యారు అక్కడ చికిత్స పొందుతూ 26-01-2026 తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ఘటనపై అవుకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అవుకు పోలీసులు తెలిపారు

## మంగంపేటలో ఘనంగా గణతంత్ర వేడుకలు

# ఆదినారాయణ రెడ్డికి ఘన సన్మానం.

**ఓబులవారిపల్లి జనవరి 26 రిపబ్లిక్ న్యూస్.**

ఓబులవారిపల్లి మండలం, మంగంపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి నాయకులు ఏ చంద్రమోహన్, మాజీ వైస్ ఎంపీపీ గునిపాటి చెన్నరాయుడు,పాల్గొన్నారు, అనంతరం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఆదినారాయణ రెడ్డి అందుకే నందుకు ఆయనను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఏ చంద్రమోహన్ గునుపాటి రాయుడు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు



+నారాయణ ,సర్పంచ్ సుధాకర్ హాజరయ్యారు. విద్యాగ్యరంగంలో మరియు సంఘంలో వారు అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు.



ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నంద్యాలలో జిల్లాలో వైభవంగా

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..!

**పరేడ్ మైదానంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ సంబరాలు. -జాతీయ పతాకావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి రాజకుమారి.**

**నంద్యాల పరేడ్ మైదానంలో దేశభక్తి సందడి అలరించిన శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు.**





**నంద్యాల, జనవరి 26:**

సోమవారం ఉదయం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరేడ్ మైదానంలో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్రీయ సెల్యూట్ స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి పరేడ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల ప్లాటూన్లు క్రమశిక్షణతో మార్చ్‌పాస్ట్ నిర్వహించాయి. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ఉప్పర వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సురేష్ కుమార్, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ సభ్యులు నరహరి విశ్వనాథ రెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, జిల్లా స్థాయి అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసు సిబ్బంది, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లాభివృద్ధిపై గణతంత్ర సందేశం అందించారు. 2025 రబీ సీజన్‌లో సాధారణంగా సాగు చేయాల్సిన 1 లక్షా 73 వేల హెక్టార్లకు గాను, రైతులు ఇప్పటివరకు 1 లక్షా 76 వేల హెక్టార్లలో వివిధ పంటలను సాగు చేశారని తెలిపారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా జిల్లాలోని 2,06,052 మంది రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.280 కోట్లను జమ చేసినట్లు పేర్కొన్నారు. 2025 రబీ సీజన్‌లో బ్యాంకుల ద్వారా 1,25,650 మంది రైతులకు రూ.1,920 కోట్ల మేర పంట రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు.

సాధారణ సాగు విస్తీర్ణంతో పోలిస్తే ఈ ఏడాది అదనంగా 65 వేల హెక్టార్లలో వరి, మొక్కజొన్న పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచగలిగామని అన్నారు. జిల్లాలో 48,250 హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగుచేస్తూ 14.27 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధిస్తున్నామని, ఈ ఏడాది అదనంగా 9 వేల ఎకరాల్లో పండ్ల తోటల సాగును విస్తరించినట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 7 వేల హెక్టార్లలో బిందు తుంపర్ల సేద్యం అమలుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. చేపల ఉత్పత్తి రంగంలో ఈ ఏడాది 40 వేల మెట్రిక్ టన్నుల నుండి 61 వేల మెట్రిక్ టన్నుల వరకు ఉత్పత్తిని పెంచగలిగామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు నుండి గత ఖరీఫ్‌లో 5,98,779 ఎకరాలకు సాగునీరు అందించగా, ఈ రబీ సీజన్‌లో 1,92,263 ఎకరాలకు నీరు అందిస్తున్నట్లు వివరించారు. జలజీవన్ మిషన్ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత తాగునీటి సరఫరా కోసం రూ.110 కోట్లతో చేపట్టిన 420 పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా జిల్లాలోని 3,14,118 మంది విద్యార్థుల తల్లులు, సంరక్షకుల బ్యాంకు ఖాతాల్లో లబ్ధిని జమ చేసినట్లు చెప్పారు. పదవ తరగతి విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించేందుకు 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద 58 లక్షల పని దినాల లక్ష్యంతో ఇప్పటివరకు 53.42 లక్షల పని దినాలు కల్పించి రూ.140 కోట్లను వేతనాల రూపంలో చెల్లించినట్లు తెలిపారు. పరిశ్రమల శాఖ ద్వారా రూ.259 కోట్ల పెట్టుబడితో 3,870 సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలను ఏర్పాటు చేసి 17,601 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా 19,226 మంది గర్భిణీలు, బాలింతలు, 80,832 మంది చిన్నారులకు సంపూర్ణ పోషణ పథకం కింద పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు. దీపం పథకం కింద నాలుగు విడతలుగా 12,09,270 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.100.40 కోట్లను నేరుగా జమ చేసినట్లు తెలిపారు. ఆర్ అండ్ బి శాఖ ద్వారా జిల్లావ్యాప్తంగా రూ.825 కోట్లతో 246 రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిల నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని వివరించారు. జిల్లాలో ఉపాధి కల్పనలో భాగంగా 60 జాబ్ మేళాలు నిర్వహించి 5,285 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా రూ.108.24 కోట్ల వ్యయంతో 52,475 మందికి శస్త్ర చికిత్సలు అందించినట్లు చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జిల్లాలో 2,13,630 మందికి ప్రతినెల రూ.92.41 కోట్లను 1వ తేదీన పంపిణీ చేస్తున్నామని తెలిపారు. హౌసింగ్ ఫర్ ఆల్ పథకం



ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రూ.1,025 కోట్ల అంచనాతో మంజూరైన 56,957 గృహాల్లో 33,564 గృహాల నిర్మాణం పూర్తయినట్లు కలెక్టర్ వివరించారు.
అనంతరం సెయింట్ జోసెఫ్ ఎయిడెడ్ స్కూల్, సోషల్ వెల్ఫేర్ హాస్టల్, నెరవాడ బీసీ వెల్ఫేర్, గురు రాజా పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి సాంస్కృతిక నృత్యాలు, గేయాలు ప్రేక్షకులను విశేషంగా



ఆకట్టుకున్నాయి. వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రాలు అందజేశారు. పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాళ్లను జిల్లా కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్, డీఆర్ఓ తదితర జిల్లా అధికారులు సందర్శించారు. స్టాళ్లలో జిల్లా ఉద్యానవన శాఖకు మొదటి బహుమతి, డీఆర్‌డీఏకు రెండవ బహుమతి, మెప్మాకు మూడవ బహుమతి లభించాయి. శకటాల ప్రదర్శనలో నంద్యాల మున్సిపాలిటీకి మొదటి బహుమతి, శ్రీశైలం దేవస్థానానికి రెండవ బహుమతి, రోడ్డు రవాణా శాఖకు మూడవ బహుమతి లభించాయి. ఆర్‌డబ్ల్యూఎస్, పీఓఐటీడీఏ శాఖలు కన్సోలేషన్ బహుమతులు పొందాయి.



# ఘనంగా 77వ ఘనతంత్ర దినోత్సవము

## ఏఐ ఎస్ ఎస్ డి రాష్ట్ర ఉపాధ్యక్షులు -దళిత రత్న సాయమొల్ల నర్సింగ్ రాజ్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 26 ప్రజా రిపబ్లిక్ న్యూస్**

సంగారెడ్డి,జిల్లా హత్నూర, మండలం గుండ్ల మాచ్ నూర్ పాలపనూర్ బోర్పట్ల రెడ్డి ఖానాపూర్ చింతలచెరువు సదులానగర్ గ్రామంలో ఘనతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఏ ఐ ఎస్ ఎస్ డి ఆధ్వర్యంలోజనవరి 26 సోమావారం రోజు ఉదయం 10:00గంటలకు అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించిన దళిత రత్న సాయమొల్ల నర్సింగ్ రాజ్ రాష్ట్ర ఉపా అధ్యక్షులు మాట్లాడుతూ భారతదేశానికి 2రాజ్యాంగం ఆమోదం ద్వారా దేశ ప్రజలకు రాజకీయ పరిపాలన పరంగా అనేక హక్కులు కల్పించబడ్డాయని స్వాతంత్రానికి పూర్వం దేశ ప్రజలకు వలస పాలకుల రాజరికపు పాలకుల పాలనలో కేవలం పాలకులు చెప్పింది అమలయ్యేదని భారత రాజ్యాంగం ఆమోదం ద్వారా దేశ కోట్లాది మంది ప్రజలకు విద్యా వైద్యం సదుపాయాలు హక్కుగా పొందే అవకాశంతో పాటు అనేక పరిపాలన రాజకీయ సామాజిక ఆర్థిక హక్కులు ప్రజలకు భారత రాజ్యాంగం ఆమోదం ద్వారా రాజ్యాంగ నిర్మాత దేశ ప్రజలకు కల్పించారన్నారు భారత



రాజ్యాంగం నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర మరువలేనిదని అన్నారుఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ శ్రీహరి ఉప సర్పంచ్ శంకర్ వార్డ్ సభ్యులు లక్ష్మి శ్రీనివాస్ నర్సిములు సంతోషా శివ జంగయ్య అంకిత ప్రభాకర్ భద్రేశ్ సంతోషా రమేష్ మల్లమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు సాయమొల్ల రాజు మొగులయ్య పంచాయతీ సెక్రటరీ రమణ రెడ్డి పాఠశాల ఉపధ్యాయుల బృందం యువజన సంఘగలనాయకులు లింగరాజు సురేష్ మహేష్ రవీందర్ రామకృష్ణమధు శ్రీకాంత్ లోకేష్ మాస్ సాయి తదితరులు పాలుగోన్నారు

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని గౌరవించాలి

### బంటు రాయుడు పల్వానూరు సర్పంచ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 26 ప్రజా రిపబ్లిక్ న్యూస్** హత్నూర ,మండలం.పల్వనూర్ గ్రామంలో,నేడు 77వ, గణతంత్ర దినోత్సవం, సందర్భంగా గ్రామపంచాయతీ,వద్ద జాతీయ జెండాని ఆవిష్కరించి, అనంతరం మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రతి సంవత్సరం జనవరి 26న,గణతంత్ర,దినోత్సవం జరుపుతారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారు.భారత రాజ్యాంగ సభలో 1949 నవంబరు 26న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించారు, అలాగే భూమి మీద చాలా రకాల వనరులు దొరుకుతాయి , రక్తం మాత్రం భూమి పైన దొరికే వనరము కాదు కావున ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని కోరారు అలాగే గణతంత్ర దినోత్సవం సందర్భంగా వాలీబాల్ క్రికెట్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించడం జరిగింది.

## క్రీడాకారులకు బహుమతులు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే




**మల్లాపూర్ జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్)**మల్లాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన MPL-4 క్రికెట్ లీగ్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా జరిగిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఫైనల్ మ్యాచ్‌లో పోటీపడి విజయం సాధించిన విన్నర్ టీమ్, అలాగే ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచిన రన్నర్-అప్ టీమ్‌లకు ఎమ్మెల్యే సంజయ్ బహుమతులు అందజేశారు. క్రీడాకారులను ఉత్సాహపరిచేలా విన్నర్ మరియు రన్నర్-అప్ టీమ్‌లకు ప్రైజ్ మనీని స్వయంగా స్పాన్సర్ చేసి క్రీడాప్రోత్సాహానికి తన వంతు సహకారం అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తిని, ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం, క్రమశిక్షణతో పాటు నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని పేర్కొంటూ, యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుకు రావాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు, యువకులు పాల్గొన్నారు.

## అందోల్ జోగిపేట మున్సిపాలిటీ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.

### -చిట్టి బాబు పుట్టినరోజు సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ.

### -15వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బరిలో చిట్టిబాబు.





**అందోల్ జనవరి 26( రిపబ్లిక్ న్యూస్)**ఆందోల్ జోగిపేట్ మున్సిపల్ పరిధిలోగల 15 వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న ఆకుల చిట్టిబాబు ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా తన యొక్క పుట్టినరోజు సందర్భంగా 15వ వార్డులో కార్యకర్తలు ఏర్పాటుచేసిన బర్డే కార్యక్రమాలకు హాజరవుతూ ఆయన ప్రజలకు పుట్టినరోజును పురస్కరించుకొని వార్డులో జరుగుతున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓట్ల కోసం ఎవరో వస్తుంటారు పోతుంటారు ఆయన అన్నారు. అభివృద్ధి అంటే గతంలో కౌన్సిలర్ గా చేసిన అనుభవం ఉన్న వ్యక్తిగా గత ఇంతకుముందు ఉన్న వార్డులో నేను చేసిన పనులకు నా మీద ఉన్న అభిమానంతో నేను అందరిలాగా ఓట్ల కోసమే రావడం లేదు. వార్డు ప్రజల సమస్యలు ఎల్లప్పుడూ పరిష్కరించడం కోసం వార్డు అభివృద్ధి ,వార్డులో సిసి రోడ్లు కావచ్చు డ్రైనేజీ మోరీలు కావచ్చు కొరత లేకుండా నీటి సమోసా లేకుండా బోర్లు వేయిస్తానని అన్నారు. నా వంతుగా గెలిచిన ఆరు నెలల నుంచి పనులు చేపట్టి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. మీరందరూ సహకరించి మీ కుటుంబ సభ్యునిగా పెద్దలు చిన్నలు మహిళలు యువతి యువకులు అందరూ సోదర భావంతో కలిసిమెలిసి ఉండి నన్ను భారీ మెజారిటీతో గెలిపించి వార్డు అభివృద్ధికి తోడు పడతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాలు ఆత్మ కమిటీ డైరెక్టర్ ఖలేద్, చోటు ఖాన్, అడ్డు, సోయల్, ఇమ్రాన్ ఖాన్, రఘు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీ ఆందోల్ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్.

**ఆందోల్ జనవరి 26 ( రిపబ్లిక్ న్యూస్)**



77వ గణతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని ఆందోల్ మండలం జోగిపేట పట్టణంలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం దగ్గర జాతీయ జెండా పతాకాన్ని ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ 1950 జనవరి 26 మన భారత రాజ్యాంగం అమ్మలు లోకి వచ్చింది. భారతదేశ ఒక స్వతంత్ర దేశంగా మారడమే కాకుండా భారతదేశ ప్రజలకు చట్టాలను మరియు నిబంధనలు రూపొందించుకున్న రోజు అని ఆయన తెలియజేశారు . డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించబడిన మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా ఇది మనకు మానవత్వం స్వేచ్ఛ మరియు సోదర భావాన్ని ప్రసాదించింది ఈ దేశ పౌరులుగా మనం మన హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తుంచుకోవాలి ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం. మాజీ ఎంపీపీ బాలయ్య ,మాజీ సర్పంచ్ శంకరయ్య, పార్టీ సీనియర్ నాయకులు, చాపల వెంకటేశం. సీనియర్ నాయకుడు పట్లూరి శివశేఖర్ ,మాజీ కౌన్సిలర్ ప్రవీణ సంతోష్, మాజీ కౌన్సిలర్ భవాని నాగరత్నం గౌడ్, మాజీ కౌన్సిలర్ షకీల్, రామా గౌడ్, రొయ్యల సత్యం, తాల్క లక్ష్మణ్, శ్రీధర్, పల్లె వెంకటరమణ, విజయ్ కుమార్, రవీందర్ గౌడ్, సంతోష్, తుడుం పోచయ్య , తుడుం రాజకుమార్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్‌గ్రేషియా చెక్ అందజేత



**మల్లాపూర్ జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్)**

కొన్ని నెలల క్రితం ప్రమాదవసత్తు విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన మాదం నాగరాజు కుటుంబానికి విద్యుత్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేసిన సర్పంచ్ ఏలేటి వెంకట్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజు,
విద్యుత్ శాఖ అధికారులు, మరియు నాయకులు నల్ల రవీందర్ రెడ్డి, బోయిని శేఖర్, భారతల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## 6వ వార్డు బిఆర్ఎస్ స్వతంత్ర అభ్యర్థిగా బండల శివలీల అడివయ్య.

### -మీ పెద్ద కూతురుగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి.

### -బండల శివలీల అడివయ్యా.

**అందోల్ జనవరి 26( రిపబ్లిక్ న్యూస్)**



అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 6వ వార్డ్ స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థి , బండల శివలీల అడివయ్య బరిలో ఉంటున్నానని ఆమె తెలియజేశారు. మీ ఇంటి కూతురుగా ముందుకు వస్తున్న ఆశీర్వదించండి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా అని ఆమె అన్నారు. మోసపూరితమైన పార్టీలకు నమ్మకుండా అవకాశం ఇవ్వండి, మీ ఇంటి పెద్ద కూతురు గా మీ ముందుకు వస్తున్న ఆదరించండి బండల శివలీల అడివయ్య అన్నారు.

## అభిజ్ఞ హై స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**హత్నూర :26జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్ )**

అభిజ్ఞ హై స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు విద్యార్థులకు రాజ్యాంగం రాయడానికి రెండు సంవత్సరల పదకొండు నెలల పద్దెనిమిది రోజులు పట్టింది భారత దేశంలో గణతంత్ర దినోత్సవన్ని భారత రాజ్యాంగం అమాలులోనికి వచ్చిన రోజుగా జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగ జరుపుతారు 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చడన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారు.భారత రాజ్యాంగ సభలో 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందగభారతదేశ్యం స్వాతంత్ర గణతంత్రగ ఆవిర్భావించేందుకు 1950 జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్దతితో పాటుగ అమాలోనికి తీసుకురావాలని నిర్ణయిచ్చారుఅని విద్యార్థులకు వివరించారు. తేదీ (26)రోజులు(26)సంవత్సరం( 26)




## కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ రాహుల్ రాజ్

### విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు అందించిన కలెక్టరేట్ దంపతులు





**మెదక్ జిల్లా ప్రతినిధి జనవరి 26( రిపబ్లిక్ న్యూస్)**77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు .విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగ విలువలతో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా జిల్లా ప్రగతి పదంలో నడవాలని అందుకు అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ అధికారి రాజిరెడ్డి, క్యాంపు కార్యాలయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టికెట్లు కరారు చేసిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్.

### -4వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి మాధవి బలరాం యాదవ్, -5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి తాలూకా విజయలక్ష్మి లక్ష్మణ్.

### -6వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి రొయ్యల నాగరాణి సత్యం.

### -7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి షకీల్. -8వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి నాగరత్నం గౌడ్.



**అందోల్ జనవరి 26 ( రిపబ్లిక్ న్యూస్)** అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ 4,5,6,7,8వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థుల బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఖరారు చేశారు. మాకు ఆశీర్వదించి మాపై నమ్మకం ఉంచిన మాజీ చంటి క్రాంతి కిరణ్ ఆశీస్సులతో భారీ మెజార్టీతో మా వార్డ్ లను గెలిపించుకొని మీకు గిఫ్ట్ గా ఇస్తామని ఐదు వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు సంతోషం వ్యక్తపరిచారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మల్లాపూర్ జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్)**మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ తీట్ల లహరి రాజేష్ ఆధ్వర్యంలో, గ్రామ కార్యదర్శి వినీత సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేస్తూ జెండా వందనం చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వీట్లు పంపిణీ చేసి గ్రామ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ సర్పంచ్ రంగు రామగౌడ్ నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసి మెమోంటోస్ అందచేశారు. ఈ సందర్భంగా రంగు రామగౌడ్ మాట్లాడుతూ నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గం గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీట్ల లహరి రాజేష్, ఉప సర్పంచ్ గనవేణి నందిని మల్లేష్, కారోబార్ సుధాకర్, వార్డు సభ్యులు బాస రాజారెడ్డి, బషీరుద్దీన్, కలుసాని రాజన్న, కత్తి నరేష్, మరియు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యం -ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్















**అనంతపురం ప్రతినిధి, జనవరి 26,( రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యమని ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్ పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో సోమవారం ఉదయం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ పతాకావిష్కరణ చేసి ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్ జాతీయ గీతాలాపన చేశారు. తదనంతరం జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి పెరేడ్ వీక్షణ చేసి సాయుధ దళాల నుంచి ఇంచార్జి జిల్లా కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ సందేశం ప్రసంగించారు.

**స్వతంత్ర భారతావని లౌకిక, ప్రజాస్వామ్య దేశం**

ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 77వ గణతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా ఈ వేడుకలలో పాల్గొనటానికి విచ్చేసిన స్వాతంత్ర్య సమర యోధులకు,న్యాయకోవిదులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, విద్యార్థినీ విద్యార్థులకు, మీడియా ప్రతినిధులకు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఎందరో మహనీయుల పోరాటాలు, త్యాగాల ఫలంగా సిద్ధించిన స్వతంత్ర భారతావని లౌకిక, ప్రజాస్వామ్య, సార్వభౌమ, గణతంత్ర దేశంగా 1950 జనవరి 26వ తేదీన అవతరించిందన్నారు. అందుకే ప్రతి సంవత్సరం జనవరి 26వ తేదీని గణతంత్ర దినోత్సవంగా మనం సగర్వంగా జరుపుకుంటున్నామని, దేశ స్వాతంత్ర్యం కోసం కృషి చేసిన మహనీయులందరికీ వందనాలు తెలిపారు. అనంతపురము జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో సూపర్ 6 పథకాలతోపాటు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ 77వ గణతంత్ర దినోత్సవ సంతోష సమయాన మన జిల్లాను అన్ని రంగాలలో ముందంజలో ఉంచటానికి అందరు గౌరవ ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారుల సమన్వయంతో కృషిచేస్తూ.. జిల్లా ప్రగతిని మీ ముందు ఉంచుటకు సంతోషిస్తున్నానన్నారు.

**890 కోట్లతో డ్రిప్ ఇరిగేషన్ తిరిగి చేపడతాం**

హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు కింద కాలువ వెడల్పు పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి కృషి వలన రికార్డు స్థాయిలో పూర్తి చేసి 3,850 క్యూసెక్కుల సామర్థ్యంతో నీటిని జిల్లాకు తీసుకొచ్చామన్నారు. రాగులపాడు పంప్ హౌస్ వద్ద 12 పంపుల ద్వారా నీటి పంపింగ్ చేస్తున్నాం. ఈ సీజన్ లో ఇప్పటివరకు దాదాపు 41 టి ఎమ్ సిల నీటిని సరఫరా చేశాం. ఈ ఏడాది 42 చెరువులకు నీరందించాం. ఉరవకొండ, కూడేరు, బెలుగుప్ప మండలాల్లో 50 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించేందుకు చేపట్టిన కమ్యూనిటీ లిఫ్ట్ , డ్రిప్ ఇరిగేషన్ పనులను 890 కోట్లతో తిరిగి చేపట్టేందుకు ప్రభుత్వానికి నివేదికలను పంపించామన్నారు.

**అర్హులైన వినియోగదారులకు 133 కోట్ల సబ్సిడీ**

ప్రజా పంపిణీ వ్యవస్థ కింద 6 లక్షల 74 వేల కార్డుదారులకు రేషన్ పంపిణీ చేస్తున్నాం. 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, వికలాంగులకు మరియు అనారోగ్యం కారణంగా మంచానికి పరిమితమైన కార్డుదారులకు వారి ఇంటి వద్దనే సరుకులు ప్రతి నెలా పంపిణీ చేస్తున్నాం. ఇందులో భాగంగా జిల్లాలో 6.58 లక్షల స్మార్ట్ కార్డులను మొదటి దశలో లబ్దిదారుల ఇంటివద్దకే పంపిణీ చేసాం. దీపం 2 పథకం కింద పేద ప్రజలకు అండగా జిల్లాలో సుమారు 14.44 లక్షల ఎల్ పి జి గ్యాస్ సిలిండర్లను అర్హులైన వినియోగదారులకు సరఫరా చేసి 133 కోట్ల రూపాయల సబ్సిడీని వారి ఖాతాలలో జమ చేసాం.మన రాష్ట్ర ప్రభుత్వం కుటుంబంలోని ప్రతీ పిల్లవాడినీ చదివించాలనే లక్ష్యంతో విద్యా వ్యవస్థలో పలు సంస్కరణలతో పలు పథకాల అనుసంధానంతో కార్యక్రమాలు అమలు చేస్తూ విద్యను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోంది. కుటుంబంలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అందరికి "తల్లికి వందనం" పథకాన్ని వర్తింపచేస్తున్నాం. జిల్లా వ్యాప్తంగా 1 నుంచి 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ వరకు సుమారు 3.91 లక్షల మందికి ఒక్కో విద్యార్థికి 15,000 రూపాయల చొప్పున మొత్తం సుమారు 587 కోట్ల రూపాయలను విద్యార్థుల తల్లుల బ్యాంక్ ఖాతాలకు జమ చేసాం. జిల్లాలోని 1703 ప్రభుత్వ పాఠశాలల్లో, 26 జూనియర్ కళాశాలల్లో 'మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.ఓ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నాం. జిల్లాలో "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం" ద్వారా సుమారు 1.89 లక్షల మంది 1 నుంచి 12వ తరగతి చదివే విద్యార్థులకు ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా సన్న బియ్యంతో నాణ్యమైన, రుచికరమైన, పౌష్టికాహార మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నాం. డీఎస్సీ 2025" ద్వారా ఉపాధ్యాయ పోస్టులకు అర్హత సాధించిన 747 మంది అభ్యర్థులకు అక్టోబర్ నెలలో నియామక పత్రాలు అందచేసాం. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ కార్యక్రమం కింద 2025- 26వ సంవత్సరానికి మొత్తం 5 లక్షల మందికి ఎన్ సీడీ స్క్రీనింగ్ చెకప్ లను చేసి వారిలో మధుమేహ, రక్తపోటు, క్యాన్సర్ వ్యాధుల అనుమానితులను గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రులలో వైద్యం అందించి అవసరమైన వారికి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సిఫార్సు చేసి చికిత్సకు చర్యలు తీసుకున్నాం. అంతే కాకుండా జననీ సురక్ష యోజన, జనని శిశు సురక్ష కార్యక్రమం, రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం, జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం, జాతీయ ఎయిడ్స్ నివారణ కార్యక్రమం, జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం, జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమం, జాతీయ వెక్టార్ నివారణ కార్యక్రమం వంటి పలు కార్యక్రమాల ద్వారా పజలకు వైద్య సేవలు అందిస్తున్నాం. జిల్లాలో డిసెంబర్ 22 , 23 తేదీలల్లో 2.67 లక్షల మంది 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాం. "డా. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం" ద్వారా పేదలకు కార్పొరేట్ తరహా వైద్యం అందించే దిశగా అమలు చేస్తున్నాం. హెల్త్ కార్డు ఉన్న వారి ఆరోగ్యం కోసం అయ్యే వైద్య ఖర్చును భరిస్తున్నాం. ఎన్టీఆర్ వైద్య సేవా పరిధిలోనికి 3,257 చికిత్సలను తీసుకువచ్చాం. జిల్లాలో 54 ప్రైవేటు, 47 ప్రభుత్వ హాస్పిటల్స్ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో 1.33 లక్షల మందికి చికిత్స అందించి 238 కోట్ల రూపాయలను ఖర్చు చేశామన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ, భూసార పరిరక్షణ, చెరువుల అభివృద్ధి తదితర పనులు చేపట్టి 2.93 లక్షల మంది కూలీలకు 74 లక్షల పనిదినాల ఉపాధి కల్పించి 208 కోట్ల రూపాయల వేతనాలను చెల్లించాం. ఈ పథకం



కింద 35 లక్షల మొక్కలను నాటించాం. నేచురల్ రిసోర్స్ మేనేజ్మెంట్ కింద సుమారు 23,300 హెక్టార్ల విస్తీర్ణంలో భూమి అభివృద్ధి పనులు చేపట్టేందుకు 24.68 కోట్లు ఖర్చు చేశాం. సిసి రోడ్లు, బిటి రోడ్లు, మౌలిక వసతుల కల్పనకు 110 కోట్లు ఖర్చు చేసాం. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం సంబంధించి మౌలిక సదుపాయాల కల్పన కోసం జిల్లాలో సుమారు 225కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు, వంతెనలు, ఇతర మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకున్నాం. 194 కిలోమీటర్ల సిసి రోడ్డు పనులు, 10.50 కిలోమీటర్ల తారు రోడ్డు పనులు చేపడుతున్నాం. జాతీయ రహదారులకు సంబంధించి మన జిల్లాను విజయవాడకు అనుసంధానించే ఎన్ హెచ్-544డి జాతీయ రహదారి పనులను త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం. ఎన్హెచ్-544డిడి ఎన్ హెచ్-67 తదితర జాతీయ రహదారి పనులు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయి. రహదారులు , భవనాల శాఖకు సంబంధించి 2025-26 ఆర్థిక సంవత్సరంలో గుంతలు లేని రహదారులే లక్ష్యంగా, రహదారుల మరమ్మత్తులు మరియు అభివృద్ధి చేయుటకు ప్రభుత్వం నుండి 25 పనులకు రూ. 95.89 కోట్లు మంజూరు కాబడి వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయి. పి ఏ బి ఆర్ డ్యాం మీద బ్రిడ్జి నిర్మాణం కొరకు రూ. 91 కోట్లు మంజూరు చేయబడి పనులు అంచనా దశలో ఉన్నవి. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా పలు విభాగాల సమన్వయంతో నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో భాగంగా సుమారు 6,436 మంది యువతీ యువకులకు శిక్షణ కల్పించి, సుమారు 1400 మందికి ఉపాధి కల్పించా మన్నారు.











# దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహానుభావుల త్యాగాలు మరువలేనివి

### జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్.





**నంద్యాల,జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్)**
మన దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహా నుభావాల త్యాగాలు మరువలేనివని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ పేర్కొన్నారు.సోమవారం 77, వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ....ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని అటువంటి త్యాగమూర్తులను మనము మననం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనన్నారు. జిల్లాలో పనిచేస్తున్న అధికారులు ఉద్యోగులు బాధ్యతగా తమ విధులు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్నో వినూత్నమైన, ఆదర్శనీయమైన సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అమలు చేసేందుకు కృషి చేయాలన్నారు. రాబోయే రోజులలో జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలని మనం చేసే ప్రతి కార్యక్రమం మన భావితరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి రాము నాయక్, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహానంది క్షేత్రంలో అన్నదానానికి ఉచితంగా కూరగాయలు





**మహానంది, జనవరి 26, (రిపబ్లిక్ న్యూస్)**
మహానంది పుణ్య క్షేత్రంలో భక్తులకు ప్రతినిత్యం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి ఉచితంగా కూరగాయలు అందించినట్లు ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. కర్నూల్కు చెందిన హోల్సేల్ మార్కెట్ వ్యాపారులు మధు, గిరి, ప్రసాద్ 1500 కేజీల కూరగాయలను అందించినట్లు ఆయన తెలిపారు. ప్రతినెలా తమవంతు ససకరిస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ శ్రీనివాసరెడ్డి గారికి తెలిపారు.నిత్యాన్నదానానికి దాతలు సంపూర్ణ సహకార అందించాలని ఆయన కోరారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com